# పూర్వ-ప్రాథమిక పాఠశాల విద్య

# PRE - SCHOOL EDUCATION

## పరిచయం

సెక్షన్-1

ఈ కరదీపికలో రెండు సెషన్స్ గురించిన వివరాలు ఉన్నాయి. **సెషన్-1** పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి అభివృద్ధికి అనుగుణమైన బోధన విధానాల గురించిన అవలోకనం ఉంటుంది. **సెషన్ - 2** ప్రారంభ అక్షరాస్యత మరియు గణితాభివృద్ధికి సంబంధించిన అవగాహనను కల్పిస్తుంది.

చిన్న పిల్లలు క్రెచ్, డేకేర్, ప్లేస్కూల్, నర్సరీ స్కూల్ లేదా కిండర్ గార్డెన్ వంటి వివిధ కేంద్రాలకు వెళ్ళడాన్ని మీరు గమనించి ఉండవచ్చు. “ఈ కేంద్రాల్లో పిల్లలు ఏమి చేస్తారు?” అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిల్లలు ఈ కేంద్రాలలో ఉండటానికి ఆసక్తిగా సంతోషంగా మరియు సిద్ధంగా ఉన్నారా? ఈ మాడ్యూల్‌లోని సెషన్-1లో మీరు పూర్వ పాఠశాల విద్య అంటే ఏమిటి, పిల్లలు ఎలా నేర్చుకుంటారు? మరియు ఈ వయస్సులో ఉన్న పిల్లల సమూహానికి ఎలాంటి బోధనను అవలంబించాలి? వంటి వాటి గురించి తెలుసుకుంటారు.

### అభ్యసన లక్ష్యాలు

ఈ మాడ్యూల్ పూర్తి అయ్యేసరికి మీరు ఈ కింది అంశాలను తెలుసుకుంటారు

- పూర్వ ప్రాథమిక విద్యను నిర్వచిస్తారు.
- పూర్వ - ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత మరియు ప్రాముఖ్యతను వివరించగలుగుతారు.
- పూర్వ ప్రాథమిక విద్యలో ఉపయోగించే బోధనా వ్యూహాలను వివరించగలుగుతారు.
- పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యలో మదింపు పద్ధతుల పై అవగాహనను వివరించగలుగుతారు.
- పూర్వ - ప్రాథమిక పాఠశాల విద్యను ప్రవేశపెట్టడంలో తల్లితండ్రుల మరియు సమాజం యొక్క పాత్రను వివరించగలుగుతారు.
- పూర్వ ప్రాథమిక విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో బదిలీ చేయడానికి, ప్రాథమిక పాఠశాలలో ఎలాంటి సహసంబంధాలు ఏర్పరుచుకోవాలో వివరించగలుగుతారు.

**కృత్యం :** బాల్య జ్ఞాపకాలను మీతో పంచుకోమని శిక్షణలో పాల్గొంటున్న భాగస్వాములను అడగండి. (ఒకటి ఆహ్లాదకరమైనది మరొకటి ఆహ్లాదకరం కానిది). బాల్యదశ ప్రారంభ యొక్క ప్రాముఖ్యత మరియు జ్ఞాపకాలు జీవితాంతం ఎలాంటి ప్రభావం కలిగి ఉంటాయన్న దానితో చర్చను ప్రారంభించండి. మన జీవిత ప్రారంభ దశలో నేర్చుకున్న కథలు / గేయాలను ఎలా గుర్తుంచుకున్నాం అనే దానికి మీరు కొన్ని ఉదాహరణలు కూడా ఇవ్వవచ్చు.

## ఉపోద్ఘాతం

పుట్టినప్పటి నుండి ఎనిమిది సంవత్సరాల వయస్సు వరకు ప్రారంభ బాల్యం అని నిర్వచించవచ్చు. ఇటీవల కాలంలో ప్రారంభ బాల్య సంవత్సరాలను అధిక ప్రాధాన్యతతో కూడిన అంశంగా పరిగణిస్తున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (Sustainable Development Goods (SDC) నేపథ్యంలో పూర్వ బాల్యదశ అభివృద్ధిని ప్రత్యేక లక్ష్యంగా భావిస్తున్నారు. వీటిలో 4.2 లక్ష్యం ప్రకారం వెనుకబడిన సమూహాలకు చెందిన వారు మరియు వైకల్యంతో ఉన్నవారితో సహా బాలబాలికలందరూ ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా 2030 నాటికి ప్రారంభ బాల్య అభివృద్ధి, సంరక్షణ మరియు పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఉందని నిర్ధారించుకోవాలి. తద్వారా వారు ప్రాథమిక విద్యకు సిద్ధంగా ఉంటారు. సుస్థిరాభివృద్ధిని ఆమోదించిన 193 దేశాలలో ఒకటిగా, భారతదేశం వాటి సాధన దిశగా కృషి చేయడానికి కట్టుబడి ఉంది.

మొదటి ఆరు సంవత్సరాల జీవితం ఏ పిల్లల జీవితంలోనైనా క్లిష్టమైనదే. ఎందుకంటే ఈ సంవత్సరాల్లోని అభివృద్ధి ఇతర దశలకన్నా వేగంగా ఉంటుంది. ఈ దశలో పిల్లల మెదడు నేర్చుకోవడానికి అనువుగా ఉంటుంది. న్యూరోసైన్స్ రంగంలో ఇటీవలి పరిశోధనల ప్రకారం, 90శాతం పిల్లల్లో 5 సంవత్సరాల వయసులోనే మెదడు వృద్ధి చెందుతుంది. ఈ పెరుగుదల పిల్లల పోషణ మరియు ఆరోగ్యస్థితిని బట్టి మాత్రమే కాకుండా, వారి మానసిక సామాజిక అనుభవాలు మరియు పర్యావరణం ద్వారా కూడా ప్రభావితమవుతుంది. కావున ప్రారంభ సంవత్సరాలల్లో (ప్రీ-స్కూల్ సెట్టింగుల) పూర్వప్రాథమిక వ్యవస్థల రూపంలో పెట్టుబడులు పెట్టడం, నిబంధనల ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం చాలా ముఖ్యం.

3-6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు అందించే విద్యను పూర్వ ప్రాథమిక విద్యగా నిర్వచించారు. (అది అంగనవాడి, బాల్వాడి, నర్సరీ, ప్రీ-స్కూల్, ప్రిపరేటరీ, ప్రీ-ప్రైమరీ, యల్.కె.జి, యు.కె.జి మొదలైన పేర్లతో పిలుస్తున్నారు.)

భారతదేశంలో పూర్వ పాఠశాల విద్యను మూడు రంగాలు అందిస్తున్నాయి. అవి ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ప్రభుత్వేతర సంస్థలు (NGOs). ప్రభుత్వంలో ఇది ప్రధానంగా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ICDS) (సమీకృత బాలల అభివృద్ధి సంస్థ) ద్వారా అందిస్తున్నారు. సాధారణంగా ఇవి అంగన్‌వాడీలుగా పిలువబడే కేంద్రాలు. అంగన్ వాడీలలో 40% కేంద్రాలు ప్రాథమిక పాఠశాలల ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. అంగన్ వాడీలను పాఠశాలలో కలపడానికి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగన్ వాడీలోని పూర్వప్రాథమిక భాగం యొక్క మొత్తం బాధ్యతను తీసుకోవాలి. సాధారణంగా క్రమబద్ధీకరించని పూర్వ ప్రాథమిక కేంద్రాలు ప్రైవేటు యాజమాన్యంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. అట్టడుగు మరియు వెనుకబడిన విభాగాల నుంచి వచ్చే పిల్లల సమాజ సంక్షేమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యను అందించే కొన్ని స్వచ్ఛంద సంస్థలు (NGO'S) ఉన్నాయి. 2017-18 సంవత్సరంలో, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పాఠశాల విద్య నిర్వహణలో భాగంగా మానవ వనరుల అభివృద్ధి విభాగం (MHRD) వారు ఒకటవ తరగతికి ముందుగల రెండు సంవత్సరాల పూర్వ ప్రాథమిక విద్యను చేర్చారు. NCERT అభివృద్ధి చేసిన పూర్వ ప్రాథమిక విద్యా ప్రణాళిక మరియు పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా మార్గదర్శకాలు "ప్రీ-స్కూల్ -1 మరియు ప్రీ-స్కూల్ - 2 కోసం లక్ష్యాలు, ముఖ్య భావనలు / నైపుణ్యాలు, బోధనా ప్రక్రియలు మరియు ప్రారంభ అభ్యసన ఫలితాలను ప్రగతిశీల పద్ధతిలో పేర్కొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య అనేది 3–6 సంవత్సరాల వయస్సు పిల్లలందరికి అనగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో సహా అననుకూల వర్గాల పిల్లలకు కూడా అని అర్థం. అతని / ఆమె సామాజిక, భావోద్వేగ, జ్ఞానాత్మక, శారీరక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. ఇది జీవితకాల అభ్యాసం మరియు శ్రేయస్సు కోసం ఒక బలమైన పునాదిని అందిస్తుంది. ఇది సరైన పెరుగుదల, అభివృద్ధి మరియు అభ్యాసానికి సహజమైన, ఆనందకరమైన మరియు ఉత్తేజపరిచే వాతావరణాన్ని అందిస్తుందని నిర్ధారించారు. పూర్వప్రాథమిక విద్యను అనియత, క్రీడాధారిత మరియు కృత్యధారిత విధానాల ద్వారా అందిస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాథమిక విద్య యొక్క కింది దశ కాదు.

పూర్వ ప్రాథమిక విద్య ద్వారా విద్యార్థులు పూర్వ ప్రాథమిక దశ నుండి ప్రారంభ ప్రాథమిక తరగతులకు సులభంగా ప్రవేశపెట్టడానికి మరియు మెరుగైన నిలుపుదల రేటుకు దోహదపడుతుంది. ప్రారంభ సంవత్సరాలలో పిల్లల అభివృద్ధికి చెందిన అభ్యాసాలు మరియు అనుభవాలు వారి సామర్థ్యాన్ని, భౌతిక – మానసిక, సామాజిక భావోద్వేగ, భాష మరియు కళ, సౌందర్య ప్రశంసల రంగాలలో అభివృద్ధి చేస్తుంది.

## ప్రతిస్పందన ప్రశ్నలు

పూర్వ ప్రాథమిక విద్య ఒక చురుకైన పెట్టుబడి అని మీరు ఎందుకు అనుకుంటున్నారు?

**అభ్యాసం :** పాల్గొన్న వారిని రెండు గ్రూపులుగా విభజించండి. చార్ట్ పేపర్‌ను రెండు నిలువు వరుసలుగా విభజించి ఒక శీర్షికలో ఏది పూర్వ ప్రాథమిక విద్య? ఏది పూర్వ ప్రాథమిక విద్య కాదు అని రాసి దానిపై రెండు గ్రూపులు వారిని ప్రతిస్పందించి సమాధానాలు రాయమనాలి. శిక్షకుడు సమూహాల చర్చలు మరియు సలహాలను సాధారణీకరణం చేయాలి.

## పూర్వ ప్రాథమిక విద్య–పిల్లల అభ్యసన ఫలితాలు

- పిల్లలు మంచి ఆరోగ్యం, పరిశుభ్రత పారిశుద్ధ్య పద్ధతులు మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ఆచరిస్తారు.
- పిల్లలలో ఆశించిన మేరకు, కండర సమన్వయం మరియు ప్రాథమిక చలన (మెటారు) కేశలాలను ప్రదర్శిస్తారు.
- పిల్లలు అవసరమైన సామాజిక మర్యాదలు ప్రదర్శిస్తారు. మరియు ఇతరుల హక్కులు, అధికారాల పట్ల సున్నితత్వం కలిగి ఉంటారు.
- అవకాశాలు కల్పించుకొని ఇతర పిల్లలతో ఆవతారు, సహకరిస్తారు, సహాయం, పంచుకోవడం కార్యక్రమాలలో పెద్ద / చిన్న సమూహాలలో బాధ్యత తీసుకుంటారు.
- పిల్లలు సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలో భావోద్వేగాలను వ్యక్తం చేస్తారు.
- పిల్లలు కళలు, సంగీతం, నృత్యం మరియు సృజనాత్మక కదలికలను అన్వేషిస్తారు.
- పిల్లలు సంభాషణలలో పాల్గొని సూచనలను అనుసరించి అందులకు అవసరమైన ఆలోచనలను అందించడానికి దారి తీస్తుంది.

- పిల్లలు పర్యావరణంపై అవగాహనను ప్రదర్శిస్తూ పర్యావరణం గురించి ఆందోళన చెందుతారు.
- పిల్లలు ప్రయోగాలను ఆనందిస్తూ మరియు వారి తక్షణ శారీరక, సామాజిక మరియు జీవ వాతావరణం గురించి వివరణ కోరుకుంటారు.

## పూర్వ-ప్రాథమిక విద్య బోధనాశాస్త్రం పిల్లలు ఎలా నేర్చుకుంటారు?


*"పిల్లలు అనుభవాల చేయడం, ప్రయోగీకరణం, చదవడం, చర్చ, అడగడం, వినడం, ఆలోచించడం ప్రతిస్పందించడం అనే స్వీయ వ్యక్తీకరణల ద్వారా లేదా ఇతరులతో మాట్లాడటం అనే వివిధ మార్గాల ద్వారా అభ్యసిస్తారు. పిల్లల అభివృద్ధి దశలలో ఇలాంటి అవకాశాలు కల్పించాలి.*

*– NCF 2005.*

పూర్వ పాఠశాల విద్య అవసరం మరియు ప్రాముఖ్యత గురించి మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన పూర్వ ప్రాథమిక పాఠశాల ఎలా కీలకం? అనే అంశాలను మీరు ఇప్పటికే తెలుసుకొని ఉన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధిని సాధించడానికి అవసరమైన బోధనలను ఈ విభాగంలో పరిచయం చేసుకుంటారు.

### క్రీడ

పిల్లలు ఎలా నేర్చుకుంటారనేదానికి ఆటలు (క్రీడలు) గుండె వంటివి. ఆట అనేది పిల్లల అభ్యాస మార్గంగా విశ్వ వ్యాప్తంగా పరిగణించబడుతుంది. వారు ఆడటానికి ఇష్టపడతారు. ఎప్పుడైతే వారికి స్వేచ్ఛనిస్తామో అపుడు వారు ఆటల ద్వారనే ప్రయోగాలు మరియు అన్వేషణలు చేస్తారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి (అనగా శారీరక, చాలక, సామాజిక, భావోద్వేగ, భాష, జ్ఞానాత్మక మరియు సృజనాత్మక, సౌందర్యాత్మక అభివృద్ధి) ఆట ఒక ముఖ్యమైన వాహనంలాంటిది. అదే విధంగా వారి అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది. అందువల్ల పూర్వ పాఠశాల పాఠ్యాంశాలు పిల్లలకు జ్ఞానాన్ని పెంపొందించటానికి పర్యావరణంతో అనుసంధానానికి మరియు ఒకరితో ఒకరు సంభాషించడానికి అవకాశాలు అందించే మాధ్యమంగా ఆటకు ప్రాధాన్యతనిస్తాయి. క్రీడ అనేది స్వేచ్ఛగా ఆడే ఆట కావచ్చు, మార్గదర్శకత్వంలో ఆడడం కావచ్చు, నిర్ధారణాత్మకంగా ఆడడం కావచ్చు. స్వేచ్ఛగా ఆడటాన్ని పిల్లలే ప్రారంభిస్తారు. పెద్దల పర్యవేక్షణ తక్కువగా ఉంటుంది. వాటి మార్గదర్శనంలో ఆడడానికి ఉపాధ్యాయుడు అవసరం. ప్రత్యేక అభ్యసనా లక్ష్యాల కోసం వీటిని నిర్వహిస్తారు. బాలురు ఏడవరు మరియు బొమ్మలతో ఆడరు వంటి లింగపరమైన మూస వ్యాఖ్యాలను ఉపాధ్యాయులు నివారించాలి. పిల్లలకు (ప్రత్యేక అవసరాలు ఉన్నవారితో సహా) వారి స్వంత ఆసక్తి గల విషయాలను ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాలి. అన్ని అభ్యసన అంశాలు లేదా అభివృద్ధి రంగాల కోసం ఆటల కార్యక్రమాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలి. క్రీడా కార్యకలాపాల్లో పాల్గొనడానికి పిల్లలందరినీ ప్రోత్సహించాలి.




## వివిధ రంగాలలో అభివృద్ధికి ఆటల కార్యక్రమాలు

### శారీరక మరియు చాలక అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలు

పూర్వ ప్రాథమిక దశ పిల్లలకు వారి వయస్సుకు తగిన, ఆసక్తికరమైన బాహ్యక్రీడల్లో క్రమం తప్పకుండా, సరిపడినన్ని

పాల్గొనే అవకాశాలు ఇవ్వాలి. క్యాచింగ్, రన్నింగ్, జంపింగ్, స్కిప్పింగ్, బ్యాలెన్సింగ్ మొ॥నవి. బహిరంగ ఆటలతో పాటు పూర్వపాఠశాల కోసం బ్లాక్ ప్లే, మానిప్యులేటివ్ ప్లే, క్లే, బ్రష్, క్రేయాన్స్ పెయింట్స్‌తో కూడిన ఆర్ట్ కార్యకలాపాలు ఉచిత ఇండోర్ ఆటలకోసం సమయం మరియు అవకాశాన్ని కల్పించడానికి రోజూవారీ ప్రణాళిక చేయాలి. చక్కటి కండరాల అభివృద్ధికి అవకాశాలను అందిస్తాయి మరియు వారి సృజనాత్మకత, ఊహా కల్పన పెంపొందించడానికి మరియు కంటి చేతి సమన్వయాన్ని బలోపేతం చేయడానికి సహాయ కృత్యాలు, తోడ్పడతాయి. ఆట కార్యకలాపాలు సందర్భోచితంగా ఉండాలి. క్రమంగా సరళమైనవి, సంక్లిష్టమైనవి, తెలిసిన వాటి నుండి తెలియని వాటికి, సవాలుతో కూడినవి కొంత ప్రయత్నంతో చాలా మంది పిల్లలకు సాధించగలగేలా ఉండాలి. పిల్లలందరి వ్యక్తిగత అవసరాలతో పాటు ప్రత్యేకఅవసరాలు గల పిల్లలందరి అవసరరాలు తీర్చే విధంగా ఉండాలి.

## సామాజిక – భావోద్వేగ అభివృద్ధికి కార్యకలాపాలు

చిన్నతనంలోనే సామాజిక మరియు మానసిక స్రేయస్సు కోసం పునాదులు వేశారు. శ్రేయస్సు అంటే మంచి శారీరక మరియు మానసిక ఆరోగ్యం, ఆనందం మరియు సంతృప్తి యొక్క భావన, మానసిక భద్రత, సానుకూల స్వీయ – భావన, ఇతరులపట్ల గౌరవం పెంపొందించడానికి పెద్దలతో సహాయక సంబంధాలు ముఖ్యమైనవి. పెద్దలు పిల్లలపై గౌరవం చూపినప్పుడు మరియు సానుకూల మార్గదర్శకత్వాన్ని ఉపయోగించినప్పుడు, పిల్లలు సమస్యలను పరిష్కరించడం, స్వీయ నియంత్రణ మరియు బలమైన గుర్తింపును పెంపొందించడం నేర్చుకుంటారు. స్వేచ్ఛ క్రిడా కార్యకలాపాలు పిల్లలకు ఎంపికలు చేయడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి మరియు ఇతరుల హక్కులు మరియు దృక్కోణాలను అర్థం చేసుకోవడానికి అవకాశాలను అందిస్తాయి. అదనంగా వారు ఒకరి కోసం వేచి ఉండటం, కలిసి పనిచేయడం, ఇతరులకు సహాయం చేయడం, కరుణ మరియు తాదాత్మ్యాన్ని గుర్తించడం మరియు అనుభవించడం, పిల్లలో అనుకూల సామాజిక ప్రవర్తన అభివృద్ధికి మద్ధతు ఇస్తాయి. ఒకరి మరియు ఎంపికను అనుసరించడం వల్ల పిల్లలు స్వీయ నియంత్రణ, పనిపై పట్టుదల మరియు మంచి పని అలవాట్లు నైపుణ్యాలను పెంపొందించుకుంటారు. భోజన విరామం సమయంలో మరుగుదొడ్డి వంటి వాటికి చెందిన పనులు అనగా చేతులు కడగడం, పోషకాహారం తినడం, నిదానంగా తినడం, శుభ్రమైన నీరు త్రాగటం వంటి మంచి ఆరోగ్య అలవాట్లను ఏర్పరుస్తాయి.

## సృజనాత్మక కళ మరియు వ్యక్తీకరణ కృత్యాలు

సంగీతం, కళ, క్రాఫ్ట్ ద్వారా పిల్లలలో ఊహాశక్తి మరియు సృజనాత్మకత పెంపొందించడం వల్ల స్వీయ – వ్యక్తీకరణ, ఆనందం మరియు కళ, సంగీతం పట్ల ఆసక్తి పెంపొందించడానికి సహాయం చేస్తుంది. పిల్లలు ఇతర పిల్లల పనిని చూసినప్పుడు వారి సంస్కృతి మరియు దృక్కోణంలో తేడాలను అభినందించడం మరియు గౌరవించడం కూడా నేర్చుకుంటారు. స్క్రిబ్లింగ్, పెయింటింగ్, డ్రాయింగ్, మ్యూజిక్, కదలిక, క్లే మోడలింగ్ ద్వారా సృజనాత్మక వ్యక్తీకరణల అవకాశాలు పిల్లలకు వారి చుట్టూ ఉన్న ప్రపంచం గురించి అంతర్దృష్టిని అందిస్తాయి. నిజ జీవిత వస్తువులు మరియు సంఘటనలను అర్థం చేసుకుంటారు మరియు సమస్యలో సృజనాత్మక పరిష్కర్తలుగా వారి సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. ఇటువంటి కార్యకలాపాలు, పూర్వ పాఠశాల విద్యకు కూడా అవకాశాలను కల్పిస్తాయి. చక్కటి కండరాల వ్యాయామం వారిని రాయడానికి సంసిద్ధపరుస్తుంది. వివిధ రకాల మూర్త ప్రక్రియలతో కూడిన ఆటలు సమయోచిత నిర్మాణాత్మక ఆటల అనుభవాలు పిల్లలను క్రొత్త ఆలోచనలు మరియు సామాగ్రితో ప్రయోగాలు చేయడానికి మరి ఊహాశక్తిని ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తాయి.

## భాషా అభివృద్ధి మరియు ప్రాథమిక అక్షరాస్యత కోసం చర్యలు

మన దేశంలో నెలకున్న బహుళ భాషానేపథ్యంలో ఎక్కువమంది పిల్లల మాతృభాష ఒకటిగా ఉంటే వారి బోధనా మాధ్యమ భాష వేరుగా ఉంటుంది. వీటిలో గిరిజన భాషలు లేదా ప్రాంతీయ భాషలు యొక్క మాండలికగాలు వంటివి ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ఇంగ్లీషు మాధ్యమంగా గల పూర్వప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు చాలా సందర్భాలలో ఆంగ్లంతో తక్కువ పరిచయం లేదా అస్సలు పరిచయం లేకుండా వస్తారు. పిల్లల మౌఖిక భాష ఆధారాన్ని నిర్ధారించకుండ రాయడం, చదువడం చేయిస్తే వారు ఎటువంటి గ్రహణశక్తి లేకుండా పాఠ్యాంశాలను చదువుతారు. పాఠశాలల్లోని వివిధ సబ్జక్టులు భాషాధారితంగానే ఉండడం వల్ల భాషలో పట్టులేకపోవడం వారి భవిష్యత్తు అభ్యసనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఈ సవాలుతో పాటు, ఇంట్లో అక్షరాస్యత వాతావరణం లేని మూడవతరం అభ్యాసకులు / పిల్లలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

పిల్లలు తమ అనుభవాలను ఇతర పిల్లలు మరియు పెద్దలతో పంచుకోవడానికి, విమర్శనాత్మక మరియు ఒత్తిడి లేని వాతావరణం లో మాట్లాడడానికి, వినడానికి, పంచుకునేందుకు మరియు వివరించడానికి తగినన్ని అవకాశాలు ఇస్తే పిల్లలు సమర్ధవంతంగా భావవ్యక్తీకరణ చేయడం నేర్చుకుంటారు. కథ చెప్పడం, గేయాలు, అభినయగేయము, రోల్ ప్లే (పాత్రధారణ) మరియు నాటకీకరణ వంటి అవకాశాలను కల్పించాలి. తరగతిలో ముద్రిత సామగ్రితో కూడిన సుసంపన్న వాతావరణాన్ని (Print rich convinonment) శీర్షికలు, లేబుల్స్, సూచనలు మరియు వారి స్వంత పేరు ట్యాగ్‌లు మొదలగు వాటి ద్వారా కల్పించవచ్చు. ఇవి పిల్లలకు ముద్రణ అవగాహన కార్యకలాపాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. పిల్లలకు ధ్వని సంబంధిత అవగాహన (ఫోనోలాజికల్)ను అభివృద్ధి చేయడంలో దోహదపడే కృత్యాలు అనగా వారినందులోని శబ్దాలను గుర్తించడం లేదా పదాలలోని శబ్దాల నమూనాలను గుర్తించడం, పదాల ప్రారంభ మరియు ముగింపు ధ్వనులను గుర్తించడం వంటివి తరువాత చిత్రాల ఆధారంగా చదవడానికి మరియు రాయడానికి, నేర్చుకోవడానికి సమర్ధవంతమైన సాధనాలు ఉపయోగపడతాయి. కథల పుస్తకాలను బిగ్గరగా చదువడం లేదా ఆసక్తి ఉన్న అంశాలపై పుస్తక బ్రౌజింగ్ అనుభవాలు, కామిక్స్, మ్యాగజైన్స్ పుస్తకాలు వంటివి విస్తృతంగా అందుబాటులో ఉంచడం ద్వారా ఆనందాన్ని కలిగించేలా ఉండాలి. కథలను బిగ్గరగా చదువడం నుండి మొత్తం తరగతిలో ఉపాధ్యాయులతో కలిసి చదువడం, చిన్న సమూహాలలో లేదా వ్యక్తిగతంగా చదువటం వంటివి పిల్లల్ని ప్రాథమిక తరగతుల్లోకి ప్రవేశించే సరికే స్వతంత్ర పాఠకులుగా మారడానికి సహాయం చేస్తాయి. ఉపాధ్యాయులు చదవడం మరియు రాయడం ప్రారంభించడం కోసం పిల్లలను రోజువారి కార్యకలాపాలతో అనుసంధానం చేయడానికి శబ్దాలతో ఆకారాలు, అక్షరాలను రూపొందించడానికి సహాయపడే కృత్యాలను రూపొందించవచ్చు, ఇంకా పిల్లలు వారి షాపింగ్ జాబితాను తయారు చేయడం, స్నేహితుడికి లేదా తల్లిదండ్రులకు మెయిల్ పంపడం, లేదా చార్ట్ కాగితం / నల్లబల్లపై పిల్లలు అల్లిన కథను ఏకకాలంలో రాయడం వంటివి వారికి లిఖితరూపాన్ని అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడుతుంది.

## పర్యావరణం గురించిన అవగాహన మరియు గణిత తార్కిక కృత్యాలు

సహజమైన ఉత్సుకతతో మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి మరియు ప్రతిస్పందించడానికి అవసరమైన సహజమైన సైన్స్ మరియు గణిత నైపుణ్యాలతోనే పిల్లలు జన్మిస్తారు. పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రధాన

లక్ష్యం, పిల్లలు వారి అవగాహన నుండి మరింత విషయ ఆధారిత అవగాహనను పెంపొందించడంలో సహాయ పడటం తద్వారా మరింత తార్కిక ఆలోచన వైపు వెళ్ళటానికి సహాయపడటం. ప్రత్యక్ష అనుభవం మరియు శారీరక, సామాజిక మరియు సహజ వాతావరణంతో పరస్పర చర్యల ద్వారా పిల్లలకు వారి చుట్టూ ఉన్న ప్రపంచానికి సంబంధించిన భావనలను రూపొందించడంలో సహాయపడటం ద్వారా ఇది పరిష్కరించ బడుతుంది. పిల్లలు రంగులు, ఆకారాలు, పరిమాణాలు, తేడాలు, కూరగాయలు, పండ్లు మొదలైన వాటి మధ్య భావనను తేడాలను గుర్తించడంతో ప్రారంభిస్తారు. విద్యార్థి పర్యావరణంతో సంభాషించే ఈ అభ్యాసం ద్వారా పెద్దలతో భావవ్యక్తీకరణం చేయడం సులభతరం అవుతుంది. పిల్లలు భావనలను ఏర్పరచుకోవడంలో భాష కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జ్ఞానాభివృద్ధి అనేది భావాత్మక వర్గీకరణతో దగ్గర సంబంధం కలిగి ఉంటుంది. భావాత్మక గ్రహణ సారూప్యత ఆధారంగా జతపరచడం, పోలికల ఆధారంగా వర్గీకరణ వంటి జ్ఞానాత్మక నైపుణ్యాలు, భావనలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. విమర్శనాత్మక ఆలోచన, తార్కికం, జ్ఞాపకం మరియు సమస్య పరిష్కారం వంటి ఉన్నతశ్రేణి ఆలోచనా నైపుణ్యాలకు పిల్లలకు మంచి పునాదిని ఏర్పరుస్తాయి. ఇవి శాస్త్రీయ వైఖరికి ఆధారమవుతాయి. తార్కికత అనేది జ్ఞాన వికాసం యొక్క ఉపవిభాగం. గణిత ఆలోచనల్లో వస్తువుల గురించి ఆలోచించడం మరియు వాటి పరిమాణాత్మక మరియు ప్రాదేశిక సంబంధాల గురించి ఒక భావనను ఏర్పరచుకోవడం జరుగుతుందే కానీ వాటి ప్రత్యేక లక్షణాల గురించి ఆలోచించడం జరుగదు. దీనితో ప్రారంభమై సంబంధాల భావనలను గ్రహిస్తారు. తద్వారా వివిధ అమరికలు (Patterns), అమూర్తభావాలను అభివృద్ధి పరుచుకుంటారు. ప్రారంభ బాల్యదశలో గణితానికి సంబంధించిన ప్రాథమిక, మౌలిక భావనలను వ్యర్థపరుచుకుంటారు. పరిమాణం, దూరం, పొడవు, వెడల్పు, బరువు మరియు ఎత్తు వంటి పూర్వ సంఖ్య భావనాల జ్ఞానాన్ని సంఖ్యా భావనను పొందడానికి మార్గాన్ని ఏర్పరచుకుంటారు. తద్వారా అంకగణిత, బీజగణిత భావనలను, ఆకారం, స్థల భావనలను, రేఖాగణిత భావనలను పొందుతారు. ఉపాధ్యాయుడు పూర్వ సంఖ్యా భావనలతో ప్రారంభించి మౌలిక అనుభవాలను కల్పించవచ్చు. ఇందుకోసం జ్ఞానాత్మక, ననననైతిక, కృత్యము అనగా జతపర్చడం, వరుసల్లో అమర్చడం వంటివి నిర్వహించాలి. ఇలాంటివి విద్యార్థులకు ఆకారాలు, సంఖ్యా భావనలను అర్థం చేసుకోవడానికి పునాది నేర్పరుస్తారు. అదే విధంగా ఇలాంటి కృత్యాలనే పిల్లల వారి సంచుల్లోని వాటిలో సంఖ్యాభావన, ఆకారాల గురించి కూడా నిర్వహించవచ్చు.

## ప్రతిస్పందన ప్రశ్నలు

1. పూర్వ – ప్రాథమిక దశలో పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కృత్యాల రూపకల్పనకు ఏ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి?
2. పూర్వ ప్రాథమిక దశలో ధ్వనిసంబంధిత (ఫోనోలాజికల్) అవగాహన ఎందుకు ముఖ్యం?

**అభ్యాసం :** ధ్వని ప్రత్యామ్నాయం

శిక్షకుడు పాల్గొనే వారిని తమ పేర్ల యొక్క మొదటి అక్షరం శబ్దాన్ని ఇచ్చిన ధ్వనితో ప్రత్యామ్నాయం చేయమని అడుగుతాడు. ఉదా:– ధ్వని 'మ' అయితే సీమా, సంజయ్, పంకజ్, మీనా, జ్యోతి, మనోజ్ పేర్లలోని మొదటి అక్షరం ధ్వని వరసగా మీమా, మంజయ్, మంకాజ్, మ్యోతి లాగా మారుతాయి. అప్పుడు సమూహంలో మారకుండా ఉన్న పేర్లని లెక్కించమని కూడా అడగవచ్చు.

**అభ్యాసం :** శిక్షణ కృత్యాలన 5-6 గ్రూపులుగా విభజించండి. ప్రతి గ్రూపుకు ఒక ప్రాథమిక అభ్యసన ప్రాంతాన్ని (Learning area) కేటాయించండి మరియు నిర్ధిష్ట అభ్యాస ప్రాంతం యొక్క కనీసం 2 లేక 3 కృత్యాలను రాయమని వారిని ప్రోత్సహించండి.

## పూర్వ ప్రాథమిక విద్యలో మదింపు

**హెచ్చరిక**

1. *ప్రవేశ పరీక్ష లేదు (మౌఖిక/ వ్రాతపూర్వక పరస్పర చర్య)*
2. *అధికారిక పరీక్షలు / పరీక్షలు లేవు*
3. *శారీరక దండన లేదా పిల్లల దుర్వినియోగం లేదు.*

పిల్లులు రాయడం, గీయడం, చెప్పడం మరియు చేయడం ద్వారా ఏం తెలుసుకున్నారు మరియు అర్థం చేసుకున్నారనేది మదింపు యొక్క ఉద్దేశం. పిల్లల అభ్యసన అభివృద్ధి యొక్క పురోగతి తెలుసుకోవడానికి మదింపు సహాయపడుతుంది. వారు ఇప్పటికే తెలుసుకున్నది మరియు వారి అభ్యాసాన్ని అభివృద్ధి చేయడంలో వారికి ఎలా తోడ్పడుతుంది. పూర్వ పాఠశాల దశలో మదింపు అనేది పరిశీలన, అనెక్‌డోటల్ రికార్డులు, పిల్లలు పని నమూనా, చెక్‌లిస్టులు, దస్త్రాలు, రూబ్రిక్స్, హెల్త్ కార్డులను ఉపయోగించడం ద్వారా జరుగుతుంది. పిల్లల రోజువారీ అనుభవాలను నమోదు చేయడం ద్వారా వారిని అన్ని రంగాల్లో అభివృద్ధిని మదింపు వేయడం అవసరం. పూర్వ ప్రాథమిక దశ సమీపంలోని మదింపు అభివృద్ధిలోని అంతరాన్ని, ప్రత్యేక విద్యా అవసరాలు, ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించడానికి సహాయపడుతుంది.

## తల్లిదండ్రుల మరియు సమాజ భాగస్వామ్యం

సమర్ధవంతమైన పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం కోసం విద్యార్థి, కుటుంబం మరియు ఉపాధ్యాయుల మధ్య భాగస్వామ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యం. పిల్లల అభ్యసనానికి, సమగ్ర మరియు అడ్డంకులు లేని సులభ విద్యాలను అవలంభించడం అవసరం. ప్రాథమిక పాఠశాలలో సాధించినవన్నీ ఇంట్లో బలోపేతం అయ్యేలా లేదా పరిపూర్ణంగా ఉండేలా చూడటం చాలా ముఖ్యం. ప్రీ-స్కూల్స్ మరియు తల్లిదండ్రులు పిల్లల యొక్క ఏదైనా ప్రత్యేక అవసరాలు లేదా వైకల్యం పరిస్థితుల గురించి సమాచారాన్ని పంచుకోవాలి. ఇది వైకల్యాన్ని ముందుగా గుర్తించడానికి. వ్యక్తిగత అభ్యాస ప్రణాళికలను అభివృద్ధికి ప్రత్యేక ఏజెన్సీలకు గుర్తించడానికి మరియు వాటిని కుటుంబ పరిస్థితులను సూచించడానికి సహాయపడుతుంది. పిల్లలను తీసుకువచ్చినపుడు మరియు తీసుకెళ్ళడానికి వారి తల్లిదండ్రులు వచ్చినప్పుడు పూర్వ ప్రాథమిక విద్యా బోధనలు వారి పిల్లల ఆసక్తి మరియు సామర్థ్యాల గురించి, తల్లిదండ్రుల ఇంట్లో నిర్వహించాల్సిన కార్యకలాపాల గురించి సలహాలు అందించాలి. పిల్లలు తయారు చేసిన నమూనాలు, పురోగతి రికార్డు, అభివృద్ధిలోని అంతరం ఉంటే (ఏదైనా ఉంటే) తల్లిదండ్రులు సమావేశాలలో క్రమం తప్పకుండా వారికి తెలియచేయాలి/వివరించాలి. కథలు చెప్పే సెషన్‌లు, ఫీల్డ్‌ట్రిప్స్, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి పాఠశాల కార్యకలాపాల నిర్వహణలో తల్లిదండ్రులను వాలంటీర్లుగా / రీసోర్స్ పర్సన్లుగా పాల్గొనేలా వీలుకల్పించాలి. తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలి.

## ప్రతిస్పందన ప్రశ్నలు

- తల్లిదండ్రుల ప్రమేయం తప్పనిసరి అని మీరు ఎందుకు అనుకుంటున్నారు?
- పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి తల్లిదండ్రులు ఏ విధంగా పాల్గొనాలని మీరు అనుకుంటున్నారు?

**అభ్యాసం :** పాల్గొనే వారిని చిన్న గ్రూపులుగా విభజించండి. పిల్లల తల్లిదండ్రులకు ప్రాముఖ్యత ఉన్న కొన్ని అంశాలను గుర్తించాలి. దీనికి సంబంధించిన విషయం, వ్యూహాలు, అవసరమైన సామగ్రిపరంగా సన్నాహాలు, మానవ వనరులు, సాంకేతికత, వేదిక మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని ఏదైనా ఒక అంశం తల్లిదండ్రుల విద్యా కార్యక్రమాన్ని ప్రణాళిక చేయమని వారిని ప్రోత్సహించాలి.

## పిల్లలు ప్రాథమిక తరగతులల్లో సజావుగా చేరడం, అనుసంధానాలు

పిల్లలు ప్రాథమిక తరగతులల్లోకి చేరడం పిల్లలకి ఉత్తేజకరమైనది మరియు సవాలుగా ఉంటుంది. విద్యార్థి కొత్త వాతావరణం, కొత్త పరిసరాలు, కొత్త ఆకాంక్షలు మరియు సంబంధాలకు సర్దుబాటు చేసుకోవాలి. అందువల్ల ఈ పరివర్తనాలు చేయడంలో పిల్లలందరికి మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యం. ప్రవేశాలు సజావుగా సాగడానికి పూర్వ-ప్రాథమిక మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఒకరితో ఒకరు క్రమం తప్పకుండా సంభాషించుకోవాలి. ప్రాథమిక పాఠశాలలను సందర్శనలను నిర్వహించవచ్చు. తద్వారా పిల్లలు కొత్త తరగతి గురించి ఒక ఆలోచనను పొందుతారు మరియు బాగా తయారవుతారు. 1వ తరగతి మరియు 2వ తరగతుల్లోని భౌతిక వాతావరణం, ముద్రణా సంపన్న వాతావరణం పిల్లలు కూర్చోడానికి తగిన సైజ్ కుర్చీలు, పిల్లల స్నేహపూర్వక మరుగుదొడ్లు వంటివి పూర్వ – ప్రాథమిక పాఠశాల మాదిరిగానే ఉండాలి. పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 1వ మరియు 2వ తరగతి ఉపాధ్యాయులతో పోర్ట్‌ఫోలియో మరియు మూల్యాంకనం రిపోర్టును పంచుకోవాలి. తద్వారా వారు పిల్లల స్థాయి గురించి నిర్ధారణకు వస్తారు. మనదేశంలో అనేక రకాల పూర్వ-పాఠశాల సేవలు అంగన్‌వాడీలు, బాల్వాడీలు, ప్రాథమిక పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్‌వాడీలు, ప్రైవేటు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మొదలైనవి ఉన్నాయి. మొత్తం 737666 అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలల్లో లేదా ప్రక్కనే ఉన్నాయి. (మూలం: UDISE 2017-18) సమయాలు, విషయం, బోధన, వనరుల భాగస్వామ్యం మొదలైన వాటి పరంగా సమర్థవంతమైన అనుసంధానాలు, ఏర్పడితే పూర్వ ప్రాథమిక పాఠశాలలకు ఇబ్బంది ఉండదు మరియు ప్రాథమిక విద్య ఒక చురుకైన పెట్టుబడి మరియు అభివృద్ధిని ప్రగతి శీలంగా మార్చడానికి ఇన్‌పుట్‌గా పనికొస్తుంది.

**అనుసంధానాలు యొక్క ప్రయోజనాలు**

- పిల్లల భాగస్వామ్యాన్ని పెంచడం.
- నమోదు మరియు నిలుపుదలను పెంపొందించడం.
- వివిధ స్థాయిలలో ఉన్నతమైన అభ్యసన ప్రగతి సాధించడం.
- దిగువ స్థాయి పొడిగింపు ధోరణిని మార్చడం
- మెరుగైన పాఠశాల సంసిద్ధత
- సమర్థవంతంగా వనరుల వినియోగం

### అనుసంధానించే విభాగాలు

#### ఉనికిపరమైన

- పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రాథమిక పాఠశాల ఆవరణలోనే / దగ్గరలో ఉండేలా చూడడం/ వీలుకల్పించడం

#### కార్యక్రమాయుత

- పాఠశాల సమయానికి అనుగుణంగా ఉండడం
- క్రీడాధారిత పద్ధతిని పూర్వపాఠశాలలో విస్తరించడం
- పూర్వ పాఠశాల మరియు 1వ తరగతి యొక్క విద్యా ప్రణాళిక అనుసంధానం.
- పూర్వప్రాథమిక మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉమ్మడి శిక్షణ.
- పరికరాలు, మౌలిక సదుపాయాలు సామగ్రి పంచుకోవడం

#### యాజమాన్యం

- సమాజ మద్దతు మరియు వనరులను సమీకరించడం
- ఉమ్మడి ప్రణాళిక మరియు పర్యవేక్షణ
- సమాజ మద్దతు మరియు వనరుల గురించి ఉమ్మడి ప్రణాళిక, పర్యవేక్షణ. పిల్లల కోసం అన్ని సేవల మధ్య అనుసంధానాలు అంటే ఆరోగ్యం, పోషణ, రోగనిరోధకత మరియు విద్య.

## ప్రతిస్పందన ప్రశ్నలు

- మీరు పూర్వప్రాథమిక విద్య మరియు ప్రాథమిక పాఠశాల / విద్య మధ్య అనుసంధానం ముఖ్యమని ఎందుకు అనుకుంటున్నారు?
- పూర్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల మధ్య సంబంధాలను ఎలా బలోపేతం చేయవచ్చు?

**అభ్యాసం :** మీరు పాల్గొనేవారిని చిన్న సమూహాలు / గ్రూపులుగా విభజించి, చర్చించమనండి

1) పాఠశాల పరిధిలోని అంగన్‌వాడీల సమస్యలు మరియు ఆందోళనలు

2) నిర్వాహకులు / ప్రధానోపాధ్యాయులుగా ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పూర్వ ప్రాథమిక పాఠశాలలకు ఎలాంటి మద్దతు ఇవ్వాలి?

3) పూర్వప్రాథమిక పాఠశాల అనేది ప్రాథమిక పాఠశాలలో ఒకభాగమైతే ఎటువంటి లబ్ధి చేకూరుతుంది?

పూర్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల మధ్య అనుసంధానం పిల్లలు మరియు వారి కుటుంబాలకు ఎలా సహాయపడతాయి?

## పూర్వ పాఠశాలలో ఒక రోజు షెడ్యూల్ యొక్క నమూనా

ఇప్పుడు, పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య, బోధన, తల్లిదండ్రుల ప్రమేయం, అనుసంధానం మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యత గురించి మీకు తెలుసు కాబట్టి, పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఒక రోజు షెడ్యూల్ యొక్క నమూనా (రవాణా మార్గాలు అంశంపై) పూర్వ ప్రాథమిక పాఠశాల కార్యక్రమం ఎలా నిర్వహించబడుతుందో అర్థం చేసుకోవడానికి మీకు సహాయం చేస్తుంది. పిల్లల దృష్టిని, ఏకాగ్రతని పరిగణలోకి తీసుకొని 15-20 నిమిషాలు ఉండేలా ప్రణాళిక చేసుకోవాలి.

పిల్లలకు అవకాశాలను కల్పించడానికి, పిల్లల ప్రాధాన్యత మరియు ఉపాధ్యాయ మార్గదర్శక కృత్యాల మధ్య సమతుల్యం ఉంది. స్వయం ప్రతిపత్తి, నిర్ణయం తీసుకోవడం మరియు ఎంపికను కొనసాగించడం, పిల్లలు ఒకరికొకరు సహకారించుకుంటూ నేర్చుకోవటానికి, సమూహాలలో పనిచేయడానికి, పంచుకొనేందుకు, వారి వంతు కోసం వేచి ఉండటానికి, సమూహ మరియు వ్యక్తిగత కృత్యాల మధ్య సమతుల్యత ఏర్పడుతుంది. చిన్నపిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పోషణ యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ షెడ్యూల్ దృష్టిలో పెట్టుకుంటుంది. ప్రతి బిడ్డ యొక్క అవసరాలు ఆసక్తులు మరియు అభ్యసనశైలి భిన్నంగా ఉన్నందున వారు వివిధ పనులలో నిమగ్నమైనప్పుడు సరైన సమయంలో సరైన జోక్యం చేసుకోవడం, ప్రారంభపనుల యొక్క వివిధ రంగాలలో పిల్లలు చేయాల్సిన పనులను జాగ్రత్తగా పరిశీలించాలి.

**ఉపాధ్యాయుడు ఈ కింది కార్యకలాపాలతో రోజును ప్రారంభించాలి**

| విషయం: రవాణా సాధనాలు | సమయం: 4 గంటలు |
|---|---|
| **సమయం** | **వివరాలు** |
| 30 నిమిషాలు | స్వాగతం, Warmup activities, పరిశుభ్రత, Checkup (ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో జరిగే అతి పెద్ద కార్యక్రమం.) |
| 30 నిమిషాలు | కృత్యాల స్థలంలో స్వేచ్ఛగా ఆడటం (పిల్లల భాగస్వామ్యంతో కూడిన చిన్న గ్రూపు కార్యకలాపం) పిల్లలు తమ కృత్యాన్ని ఆటను వారే ఎంచుకోవచ్చు. ఉదాహరణకు ఈ కృత్య ప్రాంతాలు. బొమ్మల ప్రాంతం, పఠన ప్రాంతం, బ్లాక్ బిల్డింగ్ ప్రాంతం, భాషా మరియు అక్షరాస్యత ప్రాంతం కావచ్చు. ఒక వేళ పూర్వప్రాథమిక పాఠశాలలో తక్కువ స్థలం ఉంటే ఉపాధ్యాయుడు వంతుల వారీగా ఒకటి / రెండు కృత్యాల ప్రాంతాలను అందించవచ్చు. దీనితో పిల్లలు చిన్న గ్రూపులలో ఆటను అన్వేషించడం, ఆనందించడం చేయగలరు. |
| 15 నిమిషాలు | సర్కిల్ సమయం : స్వేచ్ఛా సంభాషణ (ఉపాధ్యాయుడు ప్రారంభించిన పెద్ద సమూహ కార్యకలాపాలను) లో పిల్లలు అర్థవృత్తాకారంలో కూర్చొని వారి అనుభవాలను పంచుకుంటారు. (వారు ఏమి చేశారు, వారు ఎక్కడికి వెళ్ళారు, ఎలా ఏదైనా పండుగ కార్యక్రమం జరుపుకుంటున్నారా? మొ||). |

| సమయం | వివరాలు |
|---|---|
| 15 నిమిషాలు | మార్గదర్శక సంభాషణ: (Teacher intiated in large group) ఉపాధ్యాయుడు మరియు పిల్లలు రవాణా సాధనాలపై ఒక అభినయ గేయం పాడతారు. ఉపాధ్యాయుడు పిల్లలను పాఠశాలకు వచ్చేటప్పుడు ఏఏ వాహనాలు చూశారో వాటి గురించి, (మాట్లాడేలా ప్రోత్సహించడం) వారు పాఠశాలకు ఎలా వచ్చారో, వారి తల్లిదండ్రులు ఎలా పనికి వెళతారు మొదలగు వాటి గురించి మాట్లాడేలా ప్రోత్సహించడం. తరువాత ఆమె కొన్ని వాహనాల బొమ్మలు లేదా వాహనాల చిత్రాలు చూపించి వాటి గురించి మాట్లాడుతుంది. ఆమె పిల్లల దృష్టిని డిస్‌ప్లే బోర్డు వైపు మళ్ళించి చెప్పిన పదాల కింద వేలు పెట్టి ప్రతి వాహనం కింద రాసిన పేర్లను చదువుతుంది. |
| 30 నిమిషాలు | సంఖ్యాకృత్యాలు: (ఉపాధ్యాయుడు ప్రారంభించింది మరియు పిల్లవాడు ప్రారంభించింది) పిల్లలు సెమీ సర్కిల్‌లో కూర్చుంటారు. ఉపాధ్యాయుడు వివిధ వాహన చిత్రాలను క్షితిజ సమాంతర వరుసలో ఉంచుతారు. ఉపాధ్యాయుడు పిల్లలు భూమి మీద రవాణా, గాలిలో రవాణా లేదా నీటి రవాణా వంటి సూచనలను ఇస్తే, ఆ ప్రకారం చిత్రాలను విద్యార్థులు వెతకాలి. సూచనల ప్రకారం చక్రాల సంఖ్య మరితోలతనడి వాటిని, మంత్రరహితన వాహనాల వర్గీకరిస్తారు. |
| 30 నిమిషాలు | అక్షరాస్యత / ఆర్ట్ కార్యకలాపాలు / వ్రాయడానికి సంసిద్ధత / ప్రారంభ (పిల్లలు ప్రారంభించిన) పిల్లల్ని తమకు నచ్చిన వాహనాన్ని గీయమని మరియు రంగులు వేయమని కోరతారు. పిల్లలు చెప్పింది ఆమె రాస్తారు. |
| 10 నిమిషాలు | చేతులు కడుక్కోవడం మరియు అల్పాహారసమయం – 30 నిమిషాలు |
| 10 నిమిషాలు | భోజనం తరువాత చేతులు కడుక్కోవడం. |
| 30 నిమిషాలు | బహిరంగ ఆట. (ఆటస్థలం / తరగతిగదిలో ఆట ఆడడం)<br><br>ఉపాధ్యాయులు పిల్లలను తరగతి గది నుండి బయటకు / బహిరంగ ఆటస్థలంలోకి తీసుకెళు తుంది. ఆమె పిల్లలకు పరుగెత్తడం, దూకడం, ఊయల ఊగడం, ఇసుకలో ఆడటం మొదలగు వాటికి అవకాశం ఇస్తుంది. ఇది భౌతిక చాలక నైపుణ్యాల అభివృద్ధికి సహాయపడుతుంది. ఆమె కూడా కొన్ని సాధారణ / తేలికైన నియమాలు గల ఆటలు ఏవైనా పిల్లలతో ఆడవచ్చు. ఇది పిల్లలు తమ వంతు వచ్చే వరకు వేచి ఉండటం నేర్చుకోవడానికి సహాయపడుతుంది. |
| 30 నిమిషాలు | కథలు కూర్చడం (పిల్లలు ప్రారంభించిన, టీచర్ గైడ్) టీచరు వేర్వేరు వాహనాల ధ్వనులు చేసి పిల్లలను వాహనం యొక్క పేరును గుర్తించి వాహనం యొక్క పేరును చెప్పమని అడుగుతారు. ఇది శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. ఇప్పుడు టీచరు ఒక కథ చెప్పడం మొదలు పెడతారు. “అనగనగా / ఒక సారి నేను రైలులో |

| సమయం | వివరాలు |
|---|---|
| | ప్రయాణిస్తున్నప్పుడు ఒక పిల్లవాడు ఏడుస్తున్నాడు" పిల్లవాడు ఎందుకు ఏడుస్తున్నాడో ఊహించమని అడిగి పిల్లలు మాట్లాడే వాక్యాలను పునరావృతంచేస్తూ కొనసాగించడం ద్వారా కథను కొనసాగించడం. పిల్లల ఆసక్తిని కొనసాగించడానికి ఆమె సంఘటనలు, ఆధారాలు ఇస్తూ ఉంటారు. ఇప్పుడు తరగతి మొత్తం అభినయ గేయం పాడతారు. |
| 10 నిమిషాలు | Good bye Circle (పెద్ద సమూహా కార్యాచరణ, ఉపాధ్యాయుడి మార్గదర్శకత్వంలో పిల్లలు మరియు ఉపాధ్యాయులు పగటి పూట వారు చేసిన పనుల గురించి చర్చిస్తారు. పిల్లలు వారికి బాగా నచ్చిన, ఆనందించిన కార్యకలాపాలు గుర్తించి ప్రతిస్పందిస్తారు కథలోని క్రమాన్ని చర్చిస్తారు. ఇంటికి వెళ్ళేటప్పుడు సాధారణ రవాణా మార్గాలను గమనించి మరుసటి రోజు పంచుకోవాలని ఆమె పిల్లలను కోరుతుంది. పిల్లలు పాఠశాలలో మరియు ఇంటి వద్ద నేర్చుకున్న విషయాలకు అనుసంధానించడానికి ఇది సహాయపడుతుంది. ఈ అంశం తల్లిదండ్రులచే మరింత బలోపేతం చేయవచ్చు. |

**గమనిక :**

కార్యకలాపాల సమయం నిర్ధిష్టమైన / ఖచ్చితమైనది కాదు. పిల్లల ఆసక్తిని అనుసరించి ఏదైనా కృత్య సమయం తగ్గించవచ్చు లేదా పొడిగించవచ్చు. ఈ సమయాలు ఒక కృత్యం నుండి ఇంకో కృత్యానికి మారటానికి కూడా వర్తిస్తుంది.

## ఉపాధ్యాయుడు / కె.ఆర్.పి లకు కృత్యాలు

### కృత్యం - 1

శిక్షణార్థులను తమ కుటుంబంలో మరియు చుట్టుపక్కల పిల్లలతో సంబాషించే అనుభవాలను చెప్పమనాలి. వారు గమనించిన లక్షణాలు ఏమిటి?

### కృత్యం - 2

పూర్వ ప్రాథమిక పాటశాలలో చలన కేశలాల అభివృద్ధి లేదా ఇతర ఏదైనా రంగానికి చెందిన కృత్యాన్ని నిర్వహించాలి. ఈ కృత్యం ద్వారా పిల్లలు ఏమి నేర్చుకుంటారో గమనించి, వారి అనుభవాలను పంచుకోమనాలి.

### కృత్యం - 3

పాల్గొన్నవారిని 4 గ్రూపులుగా విభజించండి. ప్రతి గ్రూపుని పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లల కోసం కనీసం 10 అక్షరాస్యత మరియు సంఖ్యా ఆటలు, కథలు, అభినయ గేయాలు, పాటలు, సృజనాత్మక కార్యకలాపాలను సేకరించమనండి.

## కృత్యం - 4

పూర్వ ప్రాథమిక పాఠశాలను, ప్రాథమిక పాఠశాలలోని తరగతులతో ఎలా అనుసంధానించ వచ్చునే దాని గురించి ఒక సమూహంతో చర్చించాలి. ఈ రెంటి మధ్య బలమైన అనుసందానం కోసం కనీసం 5 వ్యూహాలను సూచించండి.

### మూల్యాంకనం (స్వీయ మూల్యాంకనం అభ్యాసం)

మీరు వ్యక్తిగత ప్రతిస్పందన కోసం ఈ కింది చెక్‌లిస్ట్‌ను ఉపయోగించవచ్చు. మీరు మాడ్యూల్ చదివిన తరువాత సంబంధిత కాలమ్‌కు ఎదురుగా టిక్ మార్క్ (√) ఉంచండి.

| వ. సంఖ్య | అంశాలు | అవును | కాదు |
|---|---|---|---|
| 1 | పూర్వ - ప్రాథమిక విద్యను నిర్వచించగలను. | | |
| 2 | పూర్వ - ప్రాథమిక విద్య యొక్క అవసరం మరియు ప్రాముఖ్యత వివరించగలను. | | |
| 3. | పూర్వ ప్రాథమిక విద్యలో ఉపయోగించే బోధన విధానాన్ని వివరించగలను. | | |
| 4. | పూర్వ-ప్రాథమిక సంవత్సరాలల్లో మదింపు యొక్క అవగాహనను ప్రదర్శించగలను. | | |
| 5. | పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు మరియు సమాజం యొక్క పాత్రను వివరించగలను. | | |
| 6. | ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు సజావుగా చేరడం, అనుసంధానం ఎలా చెయ్యాలో వివరించగలను. | | |

# ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యలు

సెక్షన్-2

ఈ సెషన్‌లో మీరు ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యలు అంటే ఏమిటి మరియు సంబంధిత కృత్యాలను ఎలా ప్రణాళిక చెయ్యాలి? మరియు ఎలా నిర్వహించాలి? అనే వాటిని గురించి తెలుసుకుంటారు. తద్వారా పూర్వ ప్రాథమిక దశ నుండి ప్రాథమిక పాఠశాల వరకు చిన్న పిల్లల యొక్క పరివర్తన మృదువుగా ఉండే విధంగా చేయడం. ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో మీరు పాల్గొనే వారికి తగినట్లుగా అక్షరాస్యత



పరివర్తనను రూపొందించడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే ఇది పాల్గొన్నవారిని వారి రాష్ట్రాలలో/పాఠశాలల్లో అభివృద్ధి చెందడానికి తగిన ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యా పరంగా అర్థం చేసుకోవడానికి మరియు అమలు చేయడానికి మీరు ప్రేరేపించగలరు అనే ఆశతో దీన్ని రూపొందించారు. అదే సమయంలో మీ ఉత్తమ బోధనా నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయి.

**అభ్యాసన లక్ష్యాలు**

ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రంపై ఈ సెషన్ ముగింపులో మీరు

- ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్ర ప్రాముఖ్యతను అవగాహన చేసుకుంటారు.
- ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో ప్రస్తుత బోధన మరియు అభ్యసనాన్ని మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు అవసరమైన జ్ఞానం మరియు శిక్షణపై ప్రతిస్పందిస్తారు.
- భాష మరియు ముద్రణా సంపన్న వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు.
- ఆధారిత అభివృద్ధికి తగిన కార్యకలాపాల ద్వారా ప్రారంభ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం కోసం ప్రణాళిక కార్యకలాపాలు మరియు అనుభవాల యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోండి.

## ఉపోద్ఘాతం

ప్రారంభ అక్షరాస్యత, సంఖ్యానుబంధత నైపుణ్యాలు పిల్లలందరికీ అవసరం. (విభిన్న ప్రామాణిక, ఆర్థిక నేపథ్యం కల్గినవారికి లింగ రహితంగా ప్రత్యేక అవసరాలు గలవారితో సహా) పిల్లలందరు, తమ చుట్టూ ఉన్న పరిసరాలలో భాషను వింటారు మరియు వారు దానిని ఉపయోగించుకునే అవకాశాలు ఎక్కువ, అది ఎలా పనిచేస్తుందనే దాని గురించి వారు ఎక్కువగా నేర్చుకుంటారు. ప్రారంభ సంవత్సరాల్లో భాషాభివృద్ధికి స్వేచ్ఛా

"ఆదర్శ అక్షరాస్యత ప్రవర్తన" అంటే పిల్లలు మిమ్మల్ని రోజూ చదువడం, రాయడం గమనించడం.

వాతావరణం, భయరహిత భావవ్యక్తీకరణ మరియు బొమ్మల ద్వారా నేర్పడం చాలా అవసరం. పిల్లలు వారి రోజు వారీ జీవనంలో ఇంటిలో మరియు చుట్టూ పక్కల కనిపించే చిత్రాలను గమనించడం మరియు రాయడం మరియు చదువడం వంటి ముఖ్యమైన అక్షరాస్యత ప్రశ్నలను 'అది ఏమిటి?' ఆ పోస్టర్ / కథల పుస్తకం ఏమి చెబుతుంది? మీరు నా పేరు రాస్తున్నారా? వంటి ప్రశ్నలు వారిని ప్రోత్సహించడానికి ఎంతో ఉపయోగపడతాయి.

ప్రారంభ అక్షరాస్యత కార్యకలాపాలు పిల్లలకు పదాల అర్థాన్ని మరియు తమని తాము వ్యక్తీకరించడానికి సహాయపడతాయి. పిల్లలు చదువడానికి మరియు రాయడానికి ముందు మనం అభివృద్ధి చేయవలసిన క్లిష్టమైన నైపుణ్యాలు, భాషా వికాసం, వినడం, మాట్లాడటం, చదువడం మరియు రాయడం. ప్రాథమిక విద్య ప్రారంభ దశలో విద్యార్థులు చదువడం మరియు రాయడం చేయడానికి ముందు పఠన సంసిద్ధత మరియు లేఖన సంసిద్ధత కార్యక్రమాల ద్వారా చదువడం, రాయడం అనే అంశాల పై ఎక్కువ అవకాశాలను కల్పించడం ద్వారా వీరిని ప్రోత్సహించాలి.

## ప్రారంభ అక్షరాస్యత అనుభవాలు మరియు కార్యకలాపాల కోసం ఎలాంటి ప్రణాళిక రూపకల్పన చేయాలి

పిల్లలు పూర్వ ప్రాథమిక పాఠశాలకు వచ్చినప్పుడు, వారు ఇంట్లో, వారి కుటుంబం మరియు సమాజంతో భాషను ఉపయోగించి వారి స్వంత అనుభవాలను వస్తారు. ఈ నైపుణ్యాలకు విలువ ఇవ్వాలి మరియు భాషా నైపుణ్యాలు అభివృద్ధికి ప్రారంభంగా వీటిని ఉపయోగించాలి. పిల్లల కోసం కృత్యాల రూపకల్పన చేసేటప్పుడు పిల్లల కుటుంబాల వైవిధ్యం మరియు వారి భాషా నైపుణ్యాలను కూడా గౌరవించాలి మరియు దృష్టిలో పెట్టుకోవాలి. పిల్లలలో మొదట వారి మాతృభాషలో నైపుణ్యం కలిగి ఉండేలా ప్రోత్సహించాలి. తరువాత పాఠశాల భాష (ప్రాంతీయ బాష/ ఆంగ్లం) ను నిధానంగా ప్రవేశపెట్టబడుతుంది. కొన్ని సార్లు ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ భాషలు (మాతృభాషలుగా/స్థానిక మాండలికంలో) మాట్లాడుతారు. కాబట్టి పిల్లల భావ వ్యక్తీకరణ కోసం తరగతి గదిలో బహుళ భాషలను అనుమతించాలి. పిల్లలకు వీలైనన్ని ఎక్కువ అనుభవాలను అందించాల్సిన అవసరం ఉంది.

- **మౌఖిక భాష అభివృద్ధి :** ప్రజలతో భావ వ్యక్తీకరణ (కమ్యూనికేట్) చేయడానికి మౌఖిక భాషను ఉపయోగిస్తారు. కొత్త పదజాలం వినడం, మాట్లాడం మరియు అలవర్చుకోవడం ద్వారా సమర్థవంతంగా సంభాషించడానికి సహాయపడతాయి. భావన, ఆలోచనలు, ప్రశ్నలు అడగడం మరియు సమాధానం ఇవ్వడం, సంభాషణలో పాల్గొనడం, అభినయ గేయాలు / పాటలు పాడటం, సంగీతం, కథలు వినడం, వివరించడం మరియు అంచనాలను రూపొందించడం ఒక క్రమాన్ని గుర్తు చేసుకోవడం వంటివి సర్కిల్ సమయం లేదా పెద్ద సమూహ సమయం వంటి కార్యకలాపాల ద్వారా మౌఖిక వ్యక్తీకరణకు చాలా అవకాశాలను అందించవచ్చు. కథలోని సూచనలు లేదా సంఘటనలు, కథను సృష్టించడం, మెమరీ ఆటలు ఆడటం మొదలైనవి. పిల్లలు కూడా మొదట మాతృబాషలో పాల్గొనవచ్చు లేదా తరువాత పాఠశాల భాషకు మారవచ్చు. పిల్లలు డాన్స్ (నృత్యం), డ్రామా (నాటకం)లో కూడా పాల్గొనవచ్చు, ఇది శబ్ద సంభాషణతో పాటు సంజ్ఞలు, కఠిన భాష (బాడీ లాంగ్వేజ్) వ్యక్తీకరణలు వంటి శబ్దేతర సంభాషణకు అవకాశాలను అందిస్తుంది.

- **ప్రారంభ అక్షరాస్యత మరియు రచనల కోసం ముద్రిత సామాగ్రి గురించి అవగాహన :** ముద్రణ చైతన్యం అనేది అవి గుర్తించడం, అవగాహన చేసుకోవడాన్ని సూచిస్తుంది. అక్షరాలు, పదాలు, చిత్రాలు మరియు ముద్రితాంశం యొక్క విధులు మరియు ఇవి మౌఖిక భాషతో సంబంధం కలిగి ఉండడం. ముద్రణ అవగాహన కోసం సంకేతాలు లేబుళ్ళను అవసరమైన వస్తువుగా ఉపయోగించమనేవి అవసరమైన అంశాలు. ప్రారంభ అక్షరాస్యత కార్యక్రమాన్ని అమలు చేయడానికి అర్థవంతమైన వాతావరణాన్ని సృష్టించడం మొదటి దశ, ఇది పూర్వ-పఠన, లేఖన నైపుణ్యాలను సాధనకు అవసరం. పూర్వ-పాఠశాల తరగతి గదులు పుష్కలంగా పుస్తకాలు మరియు రాత పూర్వక పదాలతో ముద్రణతో కూడిన వాతావరణాన్ని కలిగి ఉండాలి. ఉదాహరణల కోసం, గదిలోని వివిధ వస్తువుల మీద "డోర్" (తలుపు), "విండో" (కిటికీ) మరియు "అల్మరా" వంటి పదాలను రాసి అతకించాలి. అక్షరాల అయస్కాంతాలు, ఫామ్ అక్షరాలు మరియు అక్షరాల బ్లాకులను భాషా ప్రాంతంలో అందుబాటులో ఉంచవచ్చు.
- **పుస్తకాలతో బంధం :** పిల్లలతో పుస్తకాలతో అరవడానికి, అనుభవాన్ని పొందడానికి పలురకాలైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలి. వాటి పేజీలు త్రిప్పడం, చిత్రం/ప్రింట్ చూడటం ద్వారా పుస్తకం అంటే ఏమిటో అర్థం చేసుకోవడం మరియు ఎలా ఉపయోగించాలి లేదా చదువడం వంటి వాటని అర్థం చేసుకుంటారు. పుస్తకాలతో బంధం వల్ల ముద్రణ అర్థాన్ని గ్రహిస్తారు. ముద్రించిన అంశాన్ని ఎడమ నుండి కుడివైపుకు చదువాలని, పై నుండి కిందకి చదువాలని తెలుసుకొంటారు. ఒక పుస్తకంలో ముందు మరియు వెనుక కవరు పేజీలు, శీర్షిక పేజీ మరియు రచయిత, ఒక కథకు ప్రారంభం, మధ్య మరియు ముగింపు ఉంటాయని, ఇది వాస్తవిక అంశం కూడా కావచ్చని అర్థం చేసుకోవడానికి పుస్తకాలతో బంధం దోహదపడుతుంది.
- **ధ్వని అవగాహన (Phonological Awareness) :** ధ్వని అవగాహన అంటే భాష అనేది పదాలు, వర్ణాలు, మరియు శబ్దాలతో తయారైందని గుర్తించడం. ధ్వని అవగాహన అనేది ప్రతి ప్రసంగ ధ్వని లేదా అర్థాన్ని మార్చడానికి, వర్గీకరించడానికి మరియు వినడానికి పిల్లల సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ జ్ఞానం ప్రారంభంలో మౌఖిక భాషలో సంభవిస్తుంది. పిల్లలకు అక్షరాలు లేదా వీటి సంబంధిత శబ్దాలను ఎలా ఉచ్చరించాలో తెలియవలసిన అవసరం లేదు.

  **ధ్వని అవగాహన కోసం పిల్లల్లో అభివృద్ధి చేయవలసినవి :**

  - **పదం యొక్క అవగాహన :** పదాల భావన అవగాహన కొరకు పిల్లలు ఏపదం పొడవైనదిగా చెబుతారు – ఏనుగు లేదా పిల్లి?
  - **ప్రాస (Rhyming) :** పదాలలోని ప్రాసను, ధ్వనిని గుర్తించడం. ఉదాహరణకు క్యాట్ – బ్యాట్ – ర్యాట్, ముకడి – కకడి – లకడి (అదే ప్రాస కలిగిన పదాలు వినడం మరియు క్రొత్త పదాలను సృష్టించడం.)
  - **బ్లెండింగ్ (Blending) :** విద్యార్థి ప్రారంభ ముగింపు శబ్దాల ఆధారంగా పదాలను వర్గీకరించడం. ఉదాహరణకి /bl/ మరియు /ack/ కలిపి black – /బ్లా/ /క్/ – బ్లాక్.

- **విభజన చేయడం (Segmenting) :** విద్యార్థిలో వాక్యాన్ని పదాలుగా విభజన చేయగలగడం మరియు పదాలలోని శబ్దాలను/ధ్వనులను గుర్తించగలగడం. ఉదాహరణకి "నేను నా పాఠశాలను ప్రేమిస్తున్నాను"లో ఏఏ పదాలు ఉన్నాయి?
- **ప్రారంభ శబ్దాలను గుర్తించడం :** ఒకే శబ్దంతో ప్రారంభమయ్యే పదాలను గుర్తించడం.
- కింది వాటిలో ఏది "బెలూన్" (balloon) లాగా ప్రారంభమవుతుంది?

  (రెయిన్, సన్, బాట్ / పానీ, బటక్, జహాజ్).

  Rain Sun Bat Paani Batak Jahaz
- **ధ్వనిని తొలగించడం :** పిల్లవాడు ఇచ్చిన శబ్దం మినహాయించి పదాన్ని పలుకుతాడు. ఉదాహరణకి, bat లో b లేకుండా పలుకుతావు /b/? మకాన్ /మ/ లేకుండా కాన్ (Kaan) అవుతుంది.

  శబ్దాల ప్రత్యామ్నయం మరియు మార్చడం

  పిల్లవాడు ప్రసంగ శబ్దాలను ఇతరపదాలతో భర్తీ చేయవచ్చు. మొదట ధ్వనిని /p/ తోమార్చడం మీ పేరును మార్చగలరా? ఉదా॥ Sita - Pita, Kumar - Pumar etc..

పిల్లలు బిగ్గరగా చదువడానికి, భాగస్వామ్య పఠనం, మార్గదర్శక పఠనం పాటలు పాడటం, ప్రాసలు మరియు వేలి (ఫింగర్) నాటకాలు, భాషా ఆటలు మరియు శబ్దాలను జతపరచడం. శబ్ద ప్రత్యామ్నాయం, ధ్వని వివక్షతా, ధ్వని ప్రత్యామ్నాయం, వీటితో పాటు, ఆహార పెట్టెలు, ప్యాకెట్లు పదాలను ఎత్తి చూపడం (గుర్తించడం) చిత్రాలలో వివరాలను ఎత్తి చూపడం మరియు వాటి గురించి పిల్లలతో మాట్లాడం లేదా వాటిలో ఏమి జరుగుతుందో వివరించడానికి వారికి సరైన అవకాశాలను కల్పించి ప్రోత్సహించాలి. చిత్రంలో ఏమి జరుగుతుందో వర్ణించమనడం లాంటివి చేయాలి. పిల్లలు అక్షర ఆకృతులను మరియు పదాలు, వాటిలోని అక్షరాల యొక్క సారూప్యతలను దృశ్యమానంగా పోల్చగల సహజ సంఘటనలను ప్రతిరోజూ ఉపయోగించాలి. ఉదా॥ వర్ణమాల సార్టింగ్ బాక్సులు, వర్ణమాల పుస్తకాలు మరియు పజిల్స్ మొదలగునవి ఉపయోగించడం.

## ప్రారంభ రచన (రాయడం)

పిల్లలు తమ ధ్వని అవగాహన మరియు అక్షర ధ్వని జ్ఞానాన్ని రాయడంలో తమ మొదటి ప్రయత్నంగా చిన్న చిన్న గుర్తులు, గజిబిజి గీతలుగా గీస్తారు అవే పోను పోను ఏదైనా అక్షరం (లేక) సంఖ్యల్లా మార్పు చెందుతాయి. పిల్లలకు రాత నైపుణ్యాలు నేర్పించడానికి ఉపాధ్యాయుడు ఈ కింది విధానాలు / నైపుణ్యాలను అమలు చెయ్యాలి. ఉపాధ్యాయుడు అభివృద్ధిపరచాల్సిన రాత నైపుణ్యాలు

## భాగస్వామ్య రచన (Shared writing)

టీచర్ మరియు పిల్లలు కలిసి ఒక కథ లేదా సందేశాన్ని నిర్మిస్తారు. టీచరు బోర్డు మీద రాసి నమూనా ఇస్తుంది. టీచర్ "నాకు Mat రాయడం తెలుసు మరి Pat రాయడం ఎలా?" అని అడుగుతారు. పిల్లలు వారి సమాధానాలు చెబుతారు. టీచర్ అప్పుడు M చెరిపి P రాస్తారు. అప్పుడు P/a/t ని పలుకుతారు.

## స్వతంత్ర రచన

రోజూ రాయడం / రచన (స్వతంత్రంగా రాయడం) వల్ల పిల్లలు పదాలు మరియు శబ్దాలను అన్వేషించడానికి సహాయపడుతుంది. ప్రారంభంలో పిల్లల రాతలో వివిధ దశలలో ఉండొచ్చు. కొందరు రాయడానికి బదులు బొమ్మలు గీయవచ్చు (లేక) తరగతి గదిలోని ముద్రించినది చూసి రాయొచ్చు. మరికొందరు వారి ఆలోచనలను ప్రతిబింబించేలా యాదృచ్ఛిక అక్షరాలు లేదా అక్షరాల ధ్వని సాంగత్యంతో రాయడం ప్రారంబించవచ్చు. పిల్లలు కొన్ని అక్షరాలను మరియు శబ్దాలు నేర్చుకున్నప్పుడు వారు పదంలోని శబ్దాన్ని విభజించగలిగితే వాటిని రాతపూర్వకంగా ఉపయోగించడం ప్రారంభిస్తారు. అందువల్ల తెలుసుకొన్న స్పెల్లింగ్ వాడకాన్ని ప్రోత్సహించాలి.

పిల్లలు రాయడానికి తరగతిలో వారికి ఎత్తుకు సరిపడే విధంగా తరగతిలో రన్నింగ్ బ్లాక్ బోర్డు / వైట్ బోర్డు కలి ఉండటం పిల్లలకు వారి ప్రారంభదశ రాత స్క్రిబ్లింగ్, బొమ్మలు గీయటం, స్ట్రోక్స్ చేయడం లాంటి వాటికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయులు రోజువారీ దినచర్య యొక్క షెడ్యూల్‌లో రాయడాన్ని పొందుపరచాలి. తరగతిలో ప్రతివారు రాయటం, చదువటం అలవాటు / ఆనవాయితీగా చెయ్యాలి. మీరు ఎందుకు రాస్తున్నారు ఎలా రాస్తున్నారు వారు చూసేలా చెయ్యాలి. ప్రారంభ దశలో రాసే కార్యకలాపాలు అధికారికంగా ఉండాల్సినవసరం లేదు. పిక్చర్ డామినోలు, చిత్రం చూసి చదివే చార్టులు (లేక) పోస్టర్‌లు వివిధ అంశాలపై / వేర్వేరు ఇతి వృత్తాలపై అక్షర కటౌట్‌లు, నేమ్ కార్డ్‌లు, గ్రేడెడ్ కథలు పుస్తకాలు, ముద్రించిన అక్షరాలు లాంటి సరైన బోధనాభ్యసన సామాగ్రిని పిల్లలకు అందించాలి. ప్రారంభ అక్షరాస్యతను పెంచడానికి ఉపాధ్యాయులు అంతర్జాల కథలు (ఇ-స్టోరీస్ / డిజిటల్‌గేమ్స్) వంటి వయస్సుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించవచ్చు.

## ప్రతిస్పందన ప్రశ్నలు

- భాష అభ్యాసంలో మౌఖిక భాష యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
- ధ్వని అవగాహనను అభివృద్ధి చేయగల వివిధ మార్గాలు ఏమిటి?
- రాత సంసిద్ధతను పెంపొందించడానికి పిల్లలకు ఏ అవకాశాలు కల్పించాలి?

### కృత్యం - 1

చదువడం-సంసిద్ధత మరియు రాత సంసిద్ధత గురించి చర్చను సులభతరం చేయండి “పఠనం మన దైనందిన జీవితంలో ఎలా సహాయపడుతుందో ఆలోచించండి” అని చెప్పడం ద్వారా మీరు చర్చను ప్రారంభించవచ్చు. కింది ప్రశ్నల ద్వారా చర్చను ప్రోత్సహించండి.

- ప్రజలు ఏమి చదువుతారు?
- ప్రజలు ఎందుకు చదువుతారు?
- ఎక్కువుగా చదువడానికి ఇష్టపడే వ్యక్తులు ఎవరు?
- రాయడం మనకు ఎందుకు ముఖ్యమైనది?

గొప్ప ముద్రణ వాతావరణాన్ని కల్పించి ఆదర్శపఠన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను గ్రహించేలా చేయండి. మరియు పఠన సంపన్న వాతావరణాన్ని ఏర్పరచండి. ప్రతి ఉపాధ్యాయుడు / పాల్గొనేవారు వారి ప్రతిస్పందన ఎలా ఉన్నా విలువైనదిగా భావించేలా చెయ్యాలి.

ప్రారంభ అక్షరాస్యత యొక్క బోధనా ప్రక్రియలతో మిమ్మల్ని బాగా పరిచయం చేసుకోవడం మీ బాధ్యత. ప్రారంభ దశలో / సంవత్సరాలలో మీరు పాల్గొనేవారు / ఉపాధ్యాయులుగా దీన్ని ఉపయోగించడానికి మీరు ఎలా సహాయం చేయాలి? ఇది చేయడానికి, తగిన బోధనా ప్రక్రియలను ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉంది. ప్రారంభ అక్షరాస్యతను ప్రోత్సహించడానికి కొన్ని బోధనా ప్రక్రియలను కింద పేర్కొన్నారు.

- చిత్రం, కథల పుస్తకాలు, భావ పరమైన ఆటలు, డ్రాయింగ్ (చిత్రలేఖనం) స్క్రిబ్లింగ్, పెయింటింగ్, హాజరు పట్టిలో ఉదయం, సాయంత్రం సంతకం చేయడం కోసం హాజరు పట్టి సృష్టించడం (చదువడం మరియు రాయడం యొక్క ప్రారంభ ప్రయత్నాలను ప్రోత్సహించడానికి) వల్ల ఉపాధ్యాయలు పిల్లలను రాయడానికి లేదా రాసే ప్రయత్నానికి ప్రోత్సహిస్తారు.
- తరగతిలోని ముద్రణా సంపన్న వాతావరణంలో ఒకరికొకరు పంచుకోవాలి. (విషయాలు, పదాలు, గోడలు, పోస్టర్లు మొ॥నవి లేబుల్ చేయడం ద్వారా)
- బులెటిన్ సందేశాలు, పుస్తకాలు, ఓపెన్ అల్మారాల్లో బొమ్మ పెట్టెలు గమనికలు, పిల్ల ముద్రణలతో కూడిన ప్రింట్ రిచ్ తరగతి గదిని (పిల్లల కంటి స్థాయిలో) సృష్టించడం. వ్యక్తిగత ఫోల్డర్లు, చదివే మరియు రాసే పిల్లల ఛాయా చిత్రాలు, మేమ్ కార్డులు, స్క్రిబుల్ సందేశాలు తెలిసిన ఆహార ప్యాకెట్లు ప్రదర్శించాలి.
- కథకు అవకాశాలు (బిగ్గరగా చదవండి, గ్రేడెడ్ కథలు) మరియు చిత్రం, కథల పుస్తకాల నుండి ప్రాసలు, ప్రారంభాన్ని గుర్తించడం వంటి ధ్వనుల గుర్తింపు కోసం గొప్ప ముద్రణా కృత్యాలను రూపొందించండి. చిత్రం గురించి చర్చ మరియు చిత్రాలు, భిన్నమైనది ఎన్నుకోవటం వర్క్‌షీట్లు ద్వారా ఆకారాలు మరియు చిహ్నాలను వివరించడం.
- పిల్లల స్వంత అనుభవాలకు సంబంధించిన వయస్సు మరియు అభివృద్ధికి తగిన పుస్తకాలను ఎంచుకోవడం.
- పిల్లలో ఒక పుస్తకాన్ని గ్రూపుగా గాని / Circle time లో గానీ, చదువడానికి, ఆహ్లాదకరంగా, నేర్చుకొనే విధంగా ఉండాలి.
- వేగంగా చదువడం మరియు ముద్రణ కింద వేలు ఉంచుతూ చదువడం వల్ల రచనకు అర్థం ఉందని పిల్లలు అర్థంచేసుకోవాలి.
- చదివిన కథను పంచుకోవడం, పుస్తకాలు చూపడం, కథలు చెప్పడం, కథలు తయారు చేయడం.
- శబ్దాల విభాగాలపై అవగాహన పెంచడానికి భాషా పరమైన ఆటలు (శబ్దాలు, సిలబస్, ప్రాస పదాలు) ఉదా॥ మీ పేరులో మీరు విన్న ప్రారంభ శబ్దం మరియు ముగింపు శబ్దం ఏమిటి? లాంటి ధ్వని ఆటలు (ఉదాహరణకి, బబితా – ప్రారంభశబ్దం "buh" / b)
- వివిధ రకాల కాగితాలను ఉంచడం (గీతలు ఉన్నవి మరియు గీతలు లేనివి) మరియు లేఖన సామగ్రిని తరగతి గదిలోని కృత్య ప్రాంతంలో మందపాటి క్రేయాన్స్, మందపాటి పెన్సిల్స్, మందపాటి మార్కర్ పెన్నులు వంటి రాత సాధనాలు ఉంచడం, పిల్లలను వారి ఆటను వర్ణించమని దృశ్యపరంగా ప్రోత్సహించడం, ఇసుకలో అక్షరాలు రాయటానికి, వెతకడానికి ఇసుక ట్రే అందించాలి.

- కథల పుస్తకాలలో / దృష్టాంతాలలో చిత్రాలకు అనుబంధంగా తోలు బొమ్మలు, బొమ్మలు వంటి వస్తువులు వుంచడం ప్రతి పిల్ల / పిల్లవాడి వ్యక్తిగత అవసరాలు మరియు ఆసక్తులను తీర్చడానికి కథల పుస్తకాన్ని సవరించడం. ప్రారంభ అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి ఆనందించడానికి వారినీ అందరికీ అందుబాటులో, వీలుపడే విధంగా వాడే సామగ్రిని అందుబాటులో ఉండేలా చేయాలి.
- ప్రాసలు, సంగీతం, అభినయగేయాలు మరియు కదలికలను నేర్చుకోవడంలో పిల్లలను సహాయపడటానికి సంగీత వీడియోలను ఉపయోగించడం 'కీ' బోర్డులోని అక్షరాలను చూడటం మరియు సరిపోల్చడం.

పిల్లల అభ్యసనాన్ని ఎలా గమనించాలి మరియు అంచనా వేయాలి అని మీరు పాల్గొనే వారికి వివరించాలి. పిల్లల్లో ప్రారంభ అక్షర్యాత అభివృద్ధికి సూచించదగిన సూచికలు ఈ కింది విధంగా ఉండేలా వారు చూడాలి. ఉదా॥ పిల్లలు

- వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి భాషను ఉపయోగిస్తూన్నారా!
- పరిమాణం, ఆకారం, రంగు మరియు స్థానాన్ని వివరిస్తున్నారా.
- వారి కంటి – చేతి సమన్వయాన్ని బ్లాక్‌ల నిర్మాణానికి నియంత్రిస్తున్నారా?
- వారు పదాలను తయారు చేయడానికి అక్షరాలను మిళితం చేస్తున్నారా?
- కవితలు / పాటలకు కొత్త పదాలను అందిస్తున్నారా?
- ముద్రణా శ్రేణి ఎడమ నుండి కుడికి అనుసరించిగల్గుతున్నారు?
- తరగతి కార్యకలాపాల సమయంలో ఆదేశాలను అనుసరించగల్గుతున్నారా?
- కథ వినడం మరియు కథ వివరించడం (లేక) కథ గురించి మాట్లాగలుగుతున్నారా?
- విద్యార్థులు అక్షరాలు, వార్తా ప్రతికలోని పదాలు, కథలు, సంచికలు, ఆహారపు ప్యాకెట్ల లేబుల్స్ పైన ఉన్న అక్షరాలను గమనించ గల్గుతున్నారా?

## గణిత సంసిద్ధత (లేక) ప్రారంభ సంఖ్యా జ్ఞానం

చిన్న పిల్లలు సహజ గణిత శాస్త్రవేత్తలు, "పెద్దవి" తమకు ఇష్టమైనవి" "ఎక్కువ" కావాలని కోరుకుంటారు. ప్రారంభ దశల్లో పిల్లలు గణిత నైపుణ్యాలను వారి చుట్టుపక్కల వాతావరణంతో అనుభవాలు, పెద్దలతో తోటి పిల్లలతో పరస్పర అభిప్రాయాలను తెలుపుకోవటం మరియు రోజు వారీ గమనించే వాటిపై ఆధారితమై ఉండి అబివృద్ధి చెందుతాయి. నటిస్తున్న నాటకంలో పిల్లలు ఆట డబ్బును నోట్ ప్యాడ్‌ను నగదు రిజిస్టరుగా బ్యాలెన్ స్కేల్‌గా ఉపయోగించినప్పుడు వారు లెక్కింపుతో మరియు వివిధ ఇతర పూర్వగణిత అంశాలలో మునిగి తేలుతారు. పిల్లలు ఇసుక గోతిలో ఆడుతున్నప్పుడు పిల్లలు నిర్మాణం కోసం వారి ఆలోచనలను విస్తరిస్తూ పెద్ద, చిన్న, పొడవైన, పొట్టి వంటి పదజాలం ఉపయోగిస్తారు. పూర్వపాఠశాల వద్ద చాలా అనుభవాలు పిల్లల్లో సహజ ఉత్సుకత మరియు ఉత్సాహాన్ని నిర్మిస్తాయి. అదనంగా నమూనాలను కనుగొనటం, పరిమాణాలను సరిపోల్చడం, అన్నిటికంటే ఎక్కువ బ్లాకులను సమతుల్యం చేసే ప్రయత్నం చేసి సాధించడం చేస్తారు. ఈ అనుభవాలన్నీ భవిష్యత్తులో విజయానికి బలమైన పునాదిని అభివృద్ధి చేయడానికి పిల్లలకు సహాయపడతాయి.

ఇంట్లో మరియు పూర్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలు రోజువారీ జీవిత అనుభవాల ఆధారంగా గణిత సంసిద్ధత మరియు ప్రారంభ గణిత కార్యకలాపాలు నిర్మాణం జరగాలి. ఉదాహరణలతో, మీ వాక్యాలను సరైన కృత్యాలకు ధృవీకరించండి. గణిత సంసిద్ధత మరియు ప్రారంభ సంఖ్యాజ్ఞానానికి ఈ కింది కొన్ని నిర్దిష్ట ప్రమాణాలు.........

- చిత్రాలను / వస్తువులను సూచనల ఆధారంగా జతపరచడం.
- వేరు చేయడం, సమూహ పరచడం, వర్గీకరించడం వంటివి ఒక పరిమాణం ఆధారంగా ప్రారంభించి ఒకటి కంటే ఎక్కువ కొలతల నుండి ముందుకు పోవడం / పురోగతి చెందడం.
- సమస్యా పరిష్కారం: - పజిల్స్ ఏర్పాటు / చిత్రాన్ని పూర్తిచేయడం / పజిల్, మేజ్ పూర్తి చేయడం.
- నమూనాలు మరియు ఆకృతులను గుర్తించడం మరియు నమూనాలను విస్తరించడం.
- తార్కిక కృత్యాలు - దేనితో ఏది వెళుతుంది / సంబంధం కలిగిన కార్యకలాపాలు, ఫజిల్స్.
- కొలతలు మరియు పోల్చడం / పోలికలు (పూర్వ సంఖ్య) పరిమాణంకి ఉదా॥ (పెద్దది - చిన్నది) బరువు - (ఎక్కువ - తక్కువ), ఎత్తు - (పొడవు - పొట్టి), పొడవు - (పొడవైన, పొట్టి) దూరం -(దగ్గర - దూరం) మరియు పరిమాణం (ఎక్కువ - తక్కువ) మొ॥నవి.
- క్రమాన్ని అర్థం చేసుకోవడం - వస్తువుల క్రమం అర్థం చేసుకోవడం ఏది మొదట / ముందు వస్తుందో, ఆర్డినల్ స్థానాలను అర్థం చేసుకోవడానికి పునాది వేస్తుంది.
- ప్రాదేశిక సంబంధాలు - ఎగువ / దిగువన, పైన / క్రింద, బయట / లోపల, సూటిగా / వక్రంగా మొదలైనవి ప్రాథమిక గణిత భావనలు అర్థం చేసుకోవడానికి ముఖ్యమైనవి.
- ఒకదానితో ఒకటి సంబంధం: వస్తువులను సంఖ్యలతో జతపరచడం మరియు ఒక్కొక్క వస్తువును, తాకుతూ సంఖ్యతో చెపుతూ లెక్కించగలగడం.
- సమూహాలు నిర్మించడం (లేక) వస్తువుల సమూహాల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది. ఇవి సంఖ్యలు, అంకెలు అభివృద్ధికి దారితీస్తుంది.
- **సంఖ్యాజ్ఞానం** :- లెక్కించడం, ఎన్నో చెప్పడం.

పూర్వ పాఠశాల దశలో ప్రారంభ సంఖ్యకోసం కొన్ని బోధనా ప్రక్రియలు కింద పేర్కొనబడినవి.

| ప్రాథమిక సంఖ్య భావనలను ప్రోత్సహించడానికి బోధనా ప్రక్రియలు |
|---|
| • సంఖ్యలలోని తార్కికతను ప్రోత్సహించడానికి కథల పుస్తకాలు ఉపయోగించడం.<br>• లెక్కఇంచే సంఖ్యలను ఉపయోగించడానికి రోజువారీ పరిస్థితులు మరియు నిజ జీవిత ఉదాహరణలను గుర్తించండి. |

- బ్లాక్స్ / ఇంటర్ లాకింగ్ బొమ్మలు లాంటి వస్తువులు / పదార్థాలను ఉపయోగించడం.
- చిత్రాన్ని చదువడం, ఆడ్ మేన్ అవుట్ లాంటి కార్యకలాపాలు, 4–5 ముక్కల ఫజిల్స్ పూర్తి చేయడం, మేజ్, వర్గీకరణ మొ॥నవి. (ఒకే సారి రెండు – మూడు గుణాలు)
- ఇచ్చిన క్రమంలో నమూనాలను వ్రాయడం, చేయడం మరియు వాటిని సొంతగా సృష్టించడం.
- జతపరచడం, వర్గీకరణ, వరుసల్లో ఉంచడం, క్రమంలో అమర్చడం వంటి కృత్యాల కోసం మూర్త వస్తువులను ఉపయోగించడం.
- తమ చుట్టూ ఉన్న పరిసరాల్లోని వస్తువులు / సంఖ్యలను ఎన్ని ఉన్నాయో అర్థవంతమైన రీతిలో లెక్కించడం.
- పిల్లలు కప్పులు మరియు గ్లాసులను ఉపయోగించి కొలవడానికి మరియు అంచనా వేయడానికి అవసరమైన కృత్యాలు నిర్వహించడం మరియు గుప్పెడు చక్కెర, చిటికెడు ఉప్పు వంటి అప్రమాణిక కొలతలను, ఉజ్జాయింపు కృత్యాలు నిర్వహించడం.
- పిల్లలు చురుకుగా పాల్గొనగల ప్రయోగాలు, ఉపాధ్యాయుల సహాయంతో చేసి ఆనందించేలా ఉండాలి. ఉదా॥ బొమ్మలు నీటిలో తేలియాడేలా చేయడం, నిమ్మరసం తయారు చేసేటప్పుడు చక్కెరను కరిగించడం మొదలైనవి.
- వారు ముందురోజు ఏమి జరిగింది లేదా తమకు ఇష్టమైన క్షేత్ర పర్యటన తర్వాత వారు ఏమి చేశారు? వంటివి వివరిస్తారు.
- పుట్టినరోజు వేడుక / పండుగరోజు వేడుక ఎన్ని రోజులుందో వస్తువుల సహాయంతో లెక్కించడం (ఉదా॥ కొమ్మలు/కర్రలు, చిత్రాలు, సంఖ్యా క్యాలెండర్ ఉపయోగించడం).

ప్రారంభ సంఖ్యా భావనల గురించి పిల్లల పురోగతిని ఎలా గమనించాలో శిక్షణ పిల్లలకు వివరించడం కూడా మీకు అవసరం. ఇందుకోసం కింద సూచనలు ఉన్నాయి.

- పరిసరాలలోని వస్తువులు పదార్థాలు మరియు వస్తువులను ఉపయోగించి నమూనాలను గుర్తించడం మరియు సృష్టించడం.
- కథలు / కవితలలో క్రమం / నమూనాలు గుర్తించడం.
- నమూనా / సమస్యను వివరించడానికి పదజాలం ఉపయోగించడం ఒక దానికొకటి ఉన్న సంబంధాన్ని ఉపయోగించి, తాకి, లెక్కించడం చేయండి.
- విషయాలు ఎలా ఒకటిగా, భిన్నంగా ఉంటాయో వివరించండి.
- తులనాత్మక పదజాలం ఉపయోగించండి. (ఉదా॥ పెద్దది, చిన్నది, పొడవైనది, పొట్టిది మొదలైనవి.)
- రెండు స్థితులలో ఉన్న వస్తువల సంఖ్యను పోల్చండి.

## ప్రాథమిక సంఖ్యాభావన కోసం కొన్ని కృత్యాలు- ఉదాహరణలు

### వర్గీకరణ :

వర్గీకరణ ఏదైనా నమూనాల రంగు, ఆకారం, పరిమాణం, జంతువులు, రవాణా సాధనాలు మొదలైన భావనలతో చేయవచ్చు. ఉదా॥ పిల్లలను పసుపు ఆకులన్నీ ఒకవైపు, ఆకుపచ్చ ఆకులను ఒక వైపు ఉంచమని చెప్పండి. ప్రారంభంలో ఒకే భావనతో వర్గీకరణ చేసి నెమ్మదిగా / బహుళ / రెండు / ఎక్కువ ప్రమాణాలు / లోకి వెళ్ళాలి క్రమంగా ఉదా॥ పసుపు మరియు ఆకుపచ్చ ఫ్యాబ్రిక్ లను వర్గీకరించమని పిల్లవాడిని కోరడం, రెండు మూడు లక్షణాల ఆధారంగా చేయడం. ఉదా॥ పెద్ద పసుపు ఫ్యాబ్రిక్ ముక్కలు మరియు చిన్న ఫ్యాబ్రిక్ ముక్కలు వర్గీకరించమనడం ఒక పిల్లవాడు మూర్త వస్తువులను వర్గీకరించగలిగిన తర్వాత చిత్రాలు మరియు ఇతర వస్తువులను ఉపయోగించే నైపుణ్యం బలపడుతుంది.

### పోల్చడం, క్రమంలో ఉంచడం :

పిల్లల ముందు 5 - 6 ఆకులను ఉంచండి. పిల్లలను (ఒక దాని తరువాత ఒకటి) అతిపెద్ద ఆకు, అతి చిన్న ఆకుని వేరు చేసి వాటికి పెద్దది, చిన్నదని పేరు పెట్టమనండి. తర్వాత మరల వివిధ పరిమాణాలు గల 3 ఆకులు ఇవ్వండి. వాటిని క్రమంలో అంటే అతి పెద్ద దాని నుంచి చిన్న దానికి అలాగే తిరిగి చిన్న దాని నుంచి పెద్దదానికి పెట్టమనండి. పిల్లలు 3 ఆకులను క్రమంలో ఉంచగలిగినప్పుడు ఆకుల సంఖ్యను పెంచండి.

### మాదిరి / తరహాగా చేయడం :

బ్లాక్స్, పూసలు మరియు ఇతర పదార్థాలను ఉపయోగించి ప్రాదేశిక తార్కికతను, అమరిక నైపుణ్యాలను పెంపొందించాలి. ఉదా॥

- “రంగును ఉపయోగించి ట్రెడింగ్ మరియు పాటర్న్,
- పాటర్న్ నమూనాను అనుసరించడం,
- నమూనాను పూర్తి చేయడం.

### క్రమానుగత ఆలోచన (సీక్వెన్షియల్ థింకింగ్) :

- పిల్లలు సంఘటనల యొక్క తార్కిక క్రమం ప్రకారం నిర్వహించే సీక్వెన్షియల్ కార్డులు, వస్తువు లేదా కార్డులు ఎడమ నుండి కుడికి ఉంచడానికి ప్రోత్సహించండి.
- 1 నుండి 10 సంఖ్యల మధ్య ఉన్న మూడు సంఖ్యల క్రమాన్ని మౌఖికంగా పునరావృతం చేయండి.
- తర్వాత ఏమి వస్తుంది? - కోతి - కోతి, సీతాకోక చిలుక, కోతి, కోతి” ......... (పిల్లవాడు సీతాకోక చిలుక అని చెబుతాడు)
- క్రమబద్ధీకరణ:- వస్తువులను క్రమంలో ఉంచడం (అతి పెద్ద దాని నుండి చిన్నది, పొడవైన దాని నుండి పొట్టి దానికి మొదలైనవి.)

**సమస్య – పరిష్కార నైపుణ్యం :**

సమస్య పరిష్కార కార్యకలాపాలు పూర్వ అభ్యాసకులకు ప్రాథమిక సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి మరియు చేయి-కన్నుల మధ్య అనుసంధానానికి ఉపయోగపడతాయి. తేలికైన గజి బిజి ఫజిల్‌తో ప్రారంభించి క్రమంగా కఠినమూనవి ఇవ్వాలి. ఉదా।। రెండు ముక్కల ఫజిల్ నుండి 5–6 ముక్కల పజిల్‌కు. పజిల్ కృత్యాలలో సాంప్రదాయ ఇన్‌సెట్ బోర్డులుగా (ఆకారాలు, జంతువులు, రవాణా, పక్షులు, పండ్లు) ఉండవచ్చు / కలుపుకోవచ్చు.

## ప్రతిస్పందన ప్రశ్నలు

- పిల్లలు నమూనా వస్తువులని ఉపయోగించడం ద్వారా ఎలా నేర్చుకుంటారు?ల
- మీరు ఇతర సబ్జక్టులతో సంఖ్యా భావనలను మిళితం చేస్తున్నారా? పిల్లలు ఆనందంగా ప్రారంభ సంఖ్యా భావనలను గ్రహించడానికి మీరు ఏ రకమైన కృత్యాలను నిర్వహిస్తారు? పిల్లలకు సహాయాన్ని అందిస్తారు?
- మీ పాఠశాలలో భాష గురించి, ప్రారంభ అక్షరాస్యత, సంఖ్యల గురించి వివిధమైన అవకాశాలు కల్పిస్తారు? ఉదా: తరగతి గదిలో పిల్లలు ముద్రిత అంశాలను చూసే విధమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారా? ఇది వారికి కనిపించే విధంగా ఉందా? సంఖ్యల గుర్తులను వారు ఎక్కడ చూస్తారు?

## KRPలు / ఉపాధ్యాయుల కొరకు కృత్యాలు

### కృత్యం – 1

మీరు పాల్గొనేవారని నాలుగు గ్రూపులుగా విభజించి, కృత్యాలను నిర్వహించడానికి మరియు సాధన చేయడానికి వారికి పదార్థాలు మరియు వస్తువులను ఇవ్వండి. జంతువులు / పక్షులు / రవాణా యొక్క వివిధ పరిమాణాలు, ఆకారం, రంగు మరియు జంతువుల చిత్రాలు / పక్షులు / రవాణా కొమ్మలు / కర్రలు / పెన్సిల్స్ వంటి వస్తువులు అందించండి. ఇచ్చిన ప్రమాణాలు, పోలిక, క్రమం, నమూనా ...... మొదలైన వంటి వర్గీకరణకు వివిధ రకాల కృత్యాలను గురించి ఆదేశాలు ఇవ్వండి. పువ్వులు, ఆకులు, విత్తనాలు వంటి పర్యావరణ వస్తువులను కృత్యాలకు ఎలా ఉపయోగించవచ్చో ఎత్తి చూపండి. గణిత సంసిద్ధత మరియు ప్రారంభ గణిత కార్యకలాపాల ఉదాహరణలు మరియు వాటి ప్రాముఖ్యతను పంచుకోండి.

### కృత్యం – 2

**ఆరు బయట గణితం / సంఖ్యలను అన్వేషించడం:** మీరు మీతో పొల్గొనేవారిని రెండు గ్రూపులుగా విభజించండి. ప్రారంభ గణిత భావనలను పెంపొందించడానికి ప్రోత్సహించే బహిరంగ కృత్యాల కోసం జాబితాను రూపొందించమని ఒక గ్రూపును అడగండి మరియు ప్రారంభ గణితాన్ని అభివృద్ధి పరచడానికి వారు ఉపయోగించే వస్తువులు / పదార్థాలు, పుస్తకాలు మరియు ఇతర వనరుల జాబితాను తయారు చేయమని రెండవ గ్రూపును అడగండి. ఈ పనిని పూర్తి చేయడానికి 15–20 నిమిషాలు ఇవ్వండి. తరువాత రెండు గ్రూపులను వారి చేసిన జట్టుపనిని ప్రదర్శించమనండి.

## కృత్యం - 3

గణిత సంసిద్ధత మరియు ప్రారంభ గణిత పురోగతికి కృత్యాలు. పూర్వ పాఠశాలలోని మొదటి సంవత్సరం, (3 నుండి 4సం॥ పిల్లలు) రెండవ సంవత్సరం (4 నుండి 5సం॥ వయస్సు గల) పిల్లల పురోగతి కొరకు కనీసం కృత్యాన్ని రూపొందించండి. దీనివల్ల ఒక కృత్యం యొక్క కాఠిన్యతను పెంచడం గురించి ఉపాధ్యాయులకు బోధపడుతుంది. పిల్లల అభ్యసన ప్రగతిని, సాధించాల్సిన అభ్యసన ఫలితాల సాధన దోహదపడుతుంది.

## కృత్యం - 4

పూర్వ సంఖ్యా భావనా/సంఖ్యలఆధారంగా వారపు ప్రణాళికను రూపొందించండి.

### మూల్యాంకనం (స్వీయ మూల్యాంకనం)

జట్లలో చర్చను ముందుకు తీసుకు వెళ్ళడానికి మీ వ్యక్తిగత ప్రతిస్పందనల కోసం ఈ కింది చెక్‌లిస్ట్‌ను ఉపయోగించవచ్చు లేదా మీరు మాస్టర్ ట్రైనర్‌గా నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నప్పుడు పురోగతిని గుర్తించడానికి మార్గంగా ఉపయోగించవచ్చు. మీరు మాడ్యూల్ అంతా చదివిన / చూసిన తరువాత మీరు అర్థం చేసుకున్న అంశాల ఎదురుగా టిక్ (√) మార్కు ఉంచండి.

| క్రమ. సంఖ్య | అంశాలు | టిక్ (√) మార్కు కోసం స్థలం |
|---|---|---|
| 1 | ప్రారంభ అక్షరాస్యత మరియు ప్రారంభ సంఖ్య ప్రయోజనాలు | |
| 2 | ప్రారంభ అక్షరాస్యత ప్రారంభ గణితం కోసం ముద్రిత సుసంపన్న వాతావరణాన్ని ఏర్పరచడం. | |
| 3 | ప్రారంభ అక్షరాస్యత, సంఖ్యల గురించి బోధనా ప్రక్రియలను నిర్వహించడం. | |
| 4 | వివిధ రకాల గ్రూపు అభ్యాసాలు | |
| 5 | భాషా నైపుణ్యాల కృత్యాలు | |
| 6 | సంఖ్యా సంసిద్ధత కృత్యాలు | |
| 7 | రోల్ ప్లే (పాత్ర ధారణ) | |

## References


- PublicationsMinistry of Women and Child Development (MWCD). National Early Child hood Care and Education Policy (NECCE), Government of India, 2013.
- National Council of Educational Research and Training. Department of Elementary Educa tion, Padhne ki Samajh New Delhi 2008.

- National Council of Educational Research and Training. Department of Elementary Educa tion, Likhne ki Shuruat- Ek Samwad. New Delhi 2013.
- National Council of Educational Research and Training. Exemplar Guidelines for Implementation of National ECCE Curriculum Framework, New Delhi, 2015.
- National Council of Educational Research and Training. Guidelines for Pre-school Education, New Delhi, 2019 (In Press).
- National Council of Educational Research and Training. The Pre-school Curriculum, New Delhi, 2019 (In Press).
- Soni, Romila. National Council of Educational Research and Training, Department of Elementary Education, Little Steps – Readiness Activities for Reading, Writing and Number Readiness, 2005.

## Web Resources

ChandRa, Reetu. CIET. National Council of Educational Research and Training. Department of Elementary Education, Video film "KhulaAakash". 2014. https://www.youtube.com/watch?v=1XjDHOrcJyw